MANAPRAGATHI NEWS CHANNEL

జిల్లా ప్రగతి

# మన ప్రగతి

ప్రతి అక్షరం ప్రగతి కోసం

RNI-TEL/2014/56375

...తెలుగు జాతీయ దిన పత్రిక

విలేకరులు కావలెను

పాఠకుల ప్రజాధరణ పొందుతున్న మన ప్రగతి తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు

స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ, మండల విలేకరులు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత

సంప్రదించండి :

మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్) M.A., B.Ed.

సెల్ : 8341423389, 6281163825

Published from hyderabad, circulated to hyderabad, nalgonda, khammam, Rangareddy, Waramgal, Amaravathi,kadapa,kurnool,

హైదరాబాద్ | సంపుటి:11 | సంచిక:225 | ఆదివారం 06.04.25 | పేజీలు:15 | వెల:5 | సంపాదకులు: మేదరబోయిన శ్రీనివాస్

## మంచి చేసే నాయకుడితో

# రాష్ట్రం అభివృద్ధి

**రాష్ట్రాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం.. విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు.. ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి**

మన ప్రగతి న్యూస్ **అమరావతి,**

మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు. దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ

➤ మిగతా 2వ పేజిలో..



# అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

- ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కోడతాం
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



మన ప్రగతి న్యూస్ **హైదరాబాద్,**

తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో

## గచ్చీబౌలి భూములపై

# దుష్ప్రచారం

**కావాలనే ఫేక్ వీడియోల సృష్టి.. అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ**

**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి**



మన ప్రగతి న్యూస్ **హైదరాబాద్,**

హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలో పరిశ్రమల

# స్థాపనకు ప్రోత్సాహం

**పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు.. పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**

మన ప్రగతి న్యూస్ **హైదరాబాద్**

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని

# చేతగాని పాలనతో తెలంగాణ అగాధం

- బిఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు
- ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం
- రజతోత్సవ సభపై నేతలో చర్చలో కెసిఆర్



మన ప్రగతి న్యూస్ **గజ్వేల్,**

తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని

➤ మిగతా 2వ పేజిలో..

# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

**మొదటిపేజీ తరువాయి..** నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పఃతాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి-÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు- మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరయ్యారు.

## 6వేల అప్పకోసం మహిళ హత్య

### హత్య కేసును ఛేదించిన పోలీసులు

**వికారాబాద్, ఏప్రిల్5 :** 6 వేల అప్పు తిరిగివ్వలేదని.. ప్రియుడితో కలిసి మహిళను హత్య చేసింది మరో మహిళ. వికారాబాద్ జిల్లాలో మహిళ దారుణ హత్యకు గురైంది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ లో జరిగిన హత్య మిస్టరీని పోలీసులు ఛేదించారు. నిందితులను పట్టుకున్న పోలీసులు.. బొంరాస్పేట్ మండలం చౌదర్పల్లికి చెందిన ఈర్లపల్లి యశోద హత్య కేసును పోలీసులు చేధించారు. పరిగి మండలం రామ్ రెడ్డి పల్లి తండాకు చెందిన అనిత, దోమ మండలం ఉట్పల్లికి చెందిన గోపాల్ హత్య చేసినట్లు- పోలీసులు గుర్తించారు. అనిత, గోపాల్ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనిత గోపాల్ మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతున్నట్లు- పోలీసులు తెలిపారు. యశోద కొంతకాలం క్రితం అనిత దగ్గర రూ. 6 వేలు అప్పు తీసుకున్నది. యశోదను అప్పు తిరిగి చెల్లించాలని పలుమార్లు అనిత అడిగింది. డబ్బులు ఇవ్వకపోవడంతో యశోద హత్యకు ప్రియుడు గోపాల్ తో కలిసి ఎ÷-లాన్ చేసింది. హత్య చేసి యశోద ఒంటిపై ఉన్న బంగారం కాజేయాలని కుట్ర పన్నారు. ఈనెల 1న అప్పు విషయం మాట్లాడదామని యశోదకు ఫోన్ చేసి గోపాల్ రప్పించాడు. ముగ్గురు కలిసి మద్యం సేవించి.. యశోద అకస్మారక స్థితికి వెళ్ళిన తర్వాత ఆమె చీరతో మెడకు చుట్టి హత్య చేశారు. అనంతరం గోపాల్, అనిత మృతురాలి ఒంటిపై ఉన్న నగలు దోచుకున్నారు. ఆ తర్వాత గోపాల్, అనిత పెద్దేముల్ సమీపంలోని కోటిపల్లి కాలువలో యశోద మృతదేహాన్ని పారేసి.. ముఖంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. రూ. 6 వేలు అప్పు తీర్చనందుకు హత్య చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి..** స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం.
స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు- ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు- మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం అని చంద్రబాబు తెలిపారు.

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

**మొదటిపేజీ తరువాయి..** శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

**మొదటిపేజీ తరువాయి..** కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## గచ్చీబౌలి భూములపై దుష్ప్రచారం

**మొదటిపేజీ తరువాయి..** అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్లోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.

## పి-4కు అనూహ్యస్పందన

### పదికోట్లు ప్రకటించిన ప్రసాద్ సీడ్స్ అధినేత

**అమరావతి, ఏప్రిల్5 :** ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో పీ-4కు అనూహ్య స్పందన లభిస్తోంది. సొంత నిధులతో కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ అధినేత సంసిద్ధత వ్యక్తం చేశారు. లిఫ్ట్ స్కీమ్ నిర్మాణానికి రూ.10 కోట్ల వితరణ చేస్తామని ప్రసాద్ సీడ్స్ ఛైర్మన్ ప్రసాద్ స్పష్టం చేశారు. కొమ్మమూరు లిఫ్ట్‌తో గుంటూరు జిల్లా కాకుమాను మండలంలో 5,315 ఎకరాలకు తాగునీటి స్థిరీకరణ కానుంది. రైతుల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ప్రసాద్ ఔదార్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.

## రామానాయుడు స్టూడియోస్‌కు నోటీసులు

### వివరణ తరవాత ప్రత్యక్ష చర్యలు

**విశాఖపట్టణం, ఏప్రిల్5 :** విశాఖపట్నంలోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెండు వారాల సమయం ఇస్తామని, వారి వివరణ తర్వాత చర్యలు ఉంటాయని అన్నారు. రామానాయుడు స్టూడియోకు చిత్ర నిర్మాణ పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం ప్రభుత్వం 34 ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. అందులో 15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని స్టూడియో యాజమాన్యం కోరింది. అది నిబంధనలకు విరుద్ధమని.. నోటీ-సులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వివరించారు. రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీ-వల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశిరచిన ప్రయోజనం కోసం ఇచ్చిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోదియా ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తాజాగా నోటీ-సులు జారీ చేసేందుకు సిద్ధమయ్యారు.

## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

### 2026 మార్చినాటికి పూర్తి చేస్తాం: అమిత్ షా

**రాయ్‌పూర్, ఏప్రిల్5 :** 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు. గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కొంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
ఆదివారం
06.04.2025

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మన ప్రగతి న్యూస్/టేక్మాల్

మెదక్ జిల్లా టేక్మాల్ పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ.. మనం ప్రతి ఏటా ఐదవ తేదీన ప్రముఖ జాతీయ నాయకుడు మరియు సామాజిక న్యాయం కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించుకుంటాం. బాబుజీ అని ముద్దుగా పిలవబడే ఆయన జీవితం సందేశం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి బీహార్ లోని చాంద్వాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొన్నారు. విపక్షను ఎదుర్కొన్నప్పటికీ అతను విద్యను అభ్యసించడం ఆపలేదు. చదువుకునే సమయంలో వివక్షను ఎదుర్కొన్న సంఘటనలు సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలనే అతని దృఢ సంకల్పానికి ఆజ్యం పోశాయి. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. దేశ చరిత్రలోనే 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా చేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ గారిది అని వారు కొనియాడారు.అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన బాబు జగ్జీవన్ రామ్ 1971 భారత్– పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగినా 1952 నుండి ఆయన చనిపోయే వరకు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన బాబు జగ్జీవన్ రామ్ తన 78వ ఏటా కన్నుమూశారు. ఆయన చూపిన సంస్కరణలు మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు గంగమొల్ల శంకరయ్య, ఉపాధ్యక్షులు డప్పు పెంటయ్య, కొటంగారి పాపయ్య,గ్రామ పెద్దలు కలాలి ధనుంజయ గౌడ్, నాయకులు చీలపల్లి రవిశంకర్, కంకర భరత్ భూషణ్, ఘటంగారి ఈశ్వరప్ప, కునదొడ్డి బాలరాజ్, కంకర బీరప్ప,బేగరి దామోదర్, తలారి మందిర్,కొటంగారి శంకరయ్య,డప్పు దేవయ్య, కోళ్లపల్లి శ్రీనివాస్, దానంపల్లి పోచయ్య, కొటంగారి మల్లయ్య,జమీర్, సలావుద్దీన్, కంకర చెన్నయ్య, కంకర బీరప్ప, కంకర డాకేష్, గడ్డం దుర్గయ్య,ఈ. శేఖర్, విశ్వేశ్వర్ ,కరీం ,లక్ష్మయ్య,నాగయ్య,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు



## మహా నేత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
- ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మన ప్రగతి న్యూస్ నల్గొండ/మిర్యాలగూడ

భారత మాజీ ఉప ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ముఖ్య అతిథిగా శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఏకైక వ్యక్తి మాత్రమే కాదు 35 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎక్కువ కాలం మంత్రి పదవి చేసిన ఏకైక నాయకుడు కూడా వారే అని అన్నారు. ఆనాటి స్వతంత్ర ఉద్యమం నుంచి నిత్యం బడుగు బలహీన వర్గాల తరుపున పోరాడుతూ ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చిన ఆయన అలాగే దాదాపు 45 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కి తమ సేవలు అందించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు అని అన్నారు. అలాంటి మహనీయుని జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం ఆయనను స్మరించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

- రామన్నపేట మండలం ఎమ్మార్వో లాల్ బహుదూర్



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మార్వో లాల్ బహుదూర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మండల ప్రజా పరిషత్తు కార్యాలయము**

రామన్నపేట మండలం ఎంపీడీవో యాకూబ్ నాయక్ డా.బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్తు కార్యాలయము రామన్నపేట నందు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీవో,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ఏన్నూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి వేడుకలు



మన ప్రగతి న్యూస్/ఏన్కూర్

ఏన్కూర్ మండల తాసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు ఆదేశాల మేరకు, మండల ఆర్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం తాసిల్దార్ కార్యాలయంలో భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయన ఒక స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయ వేత్తగా పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన నాయకత్వ లక్షణాలు మరియు సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేని

- ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు అన్నారు. ఆయన శనివారం పిట్లం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగ హనుమాన్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు అడ్వకేట్ రామిరెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోయిన్, నజీర్, హాసన్, మహేందర్ రెడ్డి, మోహన్, సంజీవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, బుర్రం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాపు జాగ్జీవన్ రామ్ జయంతి



మన ప్రగతి న్యూస్/హత్నూర:

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గుండ్లమాచునూర్, సిరిపురం, హత్నూర, తదితర గ్రామాలలో శనివారం ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఎమ్మార్పీఎస్ యువజన సంఘాల ఆధ్వర్యంలో బాపూ జాగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మల వేసి ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపా అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ రాజ్ మాట్లాడుతు స్వాతంత్ర సమర యోధుడు సంఘ సంస్కర్త రాజకీయ వేత్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భాపూజీ గా ప్రసిద్ధుడు భారత పార్లమెంట్ లో నలభై ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమె కాకుండా ఉపా ప్రధాని గా వ్యవహరించాడన్నారు. 1935లో అంటరానివారాని సమనత్వం కోసం అంకితమైన అల్ ఇండియా క్లస్లీసలిగ్ సంస్థను స్థాపించడంలో అతను కీలక ప్రాత్ర ను పోసించాడు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నిక అయ్యాడు అతర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమని నిర్వహించారన్నారు,ఈ కార్యక్రమంలో సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, ఉప సర్పంచ్ వీరేశం, బుచ్చంద్ర, మాజీ జెడ్పిటిసి ఆశయ్య, సాయికుమార్,రాజు, నాయకులు శంకర్ శ్రీనివాస్ కృష్ణ ముత్యాలు శంకర్ మహేష్ శ్రీనివాస్. గణేష్. నరేష్ తదితరులు పాలుగోన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలానికి సంబంధించిన 74 కళ్యాణలక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లాల్ బహుదూర్,ఎంపీడీవో యాకూబ్ నాయక్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8న రామన్నపేటలో జరిగే రజకుల సదస్సును విజయవంతం చేయాలి

- రజకుల సమస్యలు ఉపాధి కల్పన, రజక వృత్తిదారులకై మండల స్థాయి సదస్సు



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఏప్రిల్ 8 న మంగళవారం రోజున శ్రీ మచ్చగిరి లక్ష్మీనరసింహ స్వామి దుర్గయ్య మినీ ఫంక్షన్ హాల్ దగ్గర రామన్నపేటలో ఉదయం 10 గంటలకు జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి ,వడ్లకొండ రమేషు, పొన్న ఉప్పలయ్య ,భువనగిరి శ్రీనివాస్, పలు గ్రామాల అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, కొండూరు శంకరయ్య, అక్కనపల్లి లింగయ్య ,మాంద్ర మల్లేశం, పోట్లచెరువు శంకరయ్య, పొట్ల చెరువు నాగయ్య ,కొండూరు శ్రీనివాస్, అవనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి నూతన గుడి నిర్మాణ భూమి పూజ కార్యక్రమం



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కోమ్మాయిగూడెం గ్రామం రాముల వారి నూతన గుడి నిర్మాణం కోసం గుట్ట పైన శ్రీ శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి పూజ శేశి పంతులు ద్వారా భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపగోని ధర్మరాజు, కునూరు కృష్ణ గౌడ్, ఎర్ర నరసింహ గౌడ్, వీరమల్ల నరసింహ గౌడ్, ఎర్ర సత్తయ్య, గిరుకల రమేష్, రాసాల రమేష్, పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలలో నివాళులు అర్పించిన మాజీ జెడ్పీ ఛైర్మన్ సరిత




మనప్రగతిన్యూస్/ జోగులాంబగద్వాల జిల్లా ప్రతినిధి:

జోగులాంబ గద్వాల జిల్లాలోనూ ప్రజలకోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వతంత్ర్య సమరయోధుడు తొలి దళిత ఉప ప్రధాని బాబూ జాగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని మాజీ జెడ్పీ చైర్మన్ సరిత అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వద్ద షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు.. అనంతరం సరిత మాట్లాడుతూ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడనీ ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని,ఆయన మార్గం ఎప్పటికీ మంచి జాతీయ నాయకుడిగా పార్లమెంట్ సభ్యులుగా కేంద్రమంత్రిగా,అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని.జీవితంలో ఎనలేని సేవలు అందించారని,ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదుల వేసిన గొప్ప సమరయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,పట్టణ, ఆయా మండల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక
ఆదివారం
06.04.2025

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి భారతరత్న అవార్డు ఇవ్వాలి



మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు

ఆత్మకూరు,దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో డా,, బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ అధ్యక్షతన, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా గ్రామ మాజీ సర్పంచ్ పెరుక సత్యం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం చేసిన యోధుడు అని అన్నారు.రాజకీయ దూరందరుడు,ఓటమి ఎరుగని ధీరుడు,నెహ్రూ మంత్రివర్గంలో జగ్జీవన్ మంత్రిగా,రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా, 50 ఏండ్ల పార్లమెంటేరియన్,30 ఏండ్ల కేబినెట్ మంత్రిగా కొనసాగాడని ఆయన అన్నారు. అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు జగ్జీవన్ అని ఆయన గుర్తు చేశారు.మరో విశిష్ట అతిథిగా పాల్గొన్న పిఎసిఎస్ డైరెక్టర్ ఈదునూరి సంతోష స్వామి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, సమతావాదీ, భారతదేశ మాజీ ఉప ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోవిందు సంధ్య అశోక్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈదునూరి సంజీవరావు మాదిగ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ముంద్రాతి కిరణ్, ఎమ్మార్పీఎస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు పాముల రమేష్ వర్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ దామెర మండల అధ్యక్షుడు గోవిందు ప్రేమ్ కుమార్ మాదిగ,మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుంట మల్ల రాజు, మాజీపిఎస్సిఎస్ డైరెక్టర్ గోవిందు జయ డాక్టర్ రవికుమార్,కారోబార్ గోవిందు ఆనంద్, సోషల్ వెల్ఫేర్ పేరెంట్స్ జిల్లాకమిటీ సభ్యులు అంకేశ్వరపు నాగేష్,మాదారపు భాస్కర్, పేరుక సుధాకర్, గోవిందు శాంతి భూషణ్, గ్రామపంచాయతీ సిబ్బంది సుధాకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులను దోచేసుకుంటున్న కార్యదర్శి

- అధికారుల అండదండలతో అక్రమాలు....
- ప్రతిదానికి ఒక రేటు,అదే ఆయన రూట్.....




మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు

గ్రామ పంచాయితీల అభివృద్ధికి పాటుపడవలసిన పంచాయితీ కార్యదర్శులు అధికారుల అండదండలతో అందిన కాడికి దోచుకుంటున్న సంఘటన ఆత్మకూరు మండలం గూడేపాడు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు ఇంటి పన్ను,నల్లా పన్నులు వసూలు చేసి గ్రామ ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించవలసిన పంచాయితీ కార్యదర్శులు బినామీ బిల్లులు పెట్టి అధికారుల అండదండలతో స్వాహ చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆత్మకూరు మండలం గూడేపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ ఇంటి పన్నులు,నల్లా పనులు వసూలు చేసి పంచాయతీ సిబ్బంది అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చేశారు. మరో రెండు రోజుల తర్వాత తన అకౌంట్ లోనికి రూపాయలు 80359 రూపాయలు ఫోన్ పే చేయించుకున్నారు. అలాగే మండలంలోని నీరుకుల్ల, అక్కంపేట, హౌస్ బూజుర్గ్ గ్రామపంచాయతీలో కూడా అవినీతి అక్రమాలు జరిగాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మండల అధికారుల అండదండలతో ప్రజల నుండి ప్రతి పనికి ఒక రేటు చొప్పున వసూలు చేసినట్లు విమర్శలు వినవస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో ముత్యాల శ్రీనివాస్ గౌడ్ విచారణలు జరిపితే వారి అవినీతి బాగోతం గుట్టు రట్టు అవుతుందని గ్రామస్తులు అంటున్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాలలో కూడా పంచాయతీ కార్యదర్శులు డబ్బులు ఇవ్వనిదే ఏ పని చేయడం లేదని నిరుపేద ప్రజలు అంటున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. అధికారుల అండదండలతో ఆడిటర్ అధికారులకు కూడా మామూలు ఇచ్చి బినామీ బిల్లులతో నిధులు స్వాహా చేశారని విమర్శలు వినవస్తున్నాయి. ఈ విషయంపై పరకాల ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్లు చొరవ చూపి గ్రామపంచాయతీలో బహిరంగ విచారణ జరిపితే వారి అవినీతి గుట్టు రట్టవుతుందని అంటున్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని కల్లూరు మండలంలోని ముచ్చవరం గ్రామంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉద్దేశం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలు ఎలాంటి అవకవతలకు తావు లేకుండా ఉండాలని తెలిపారు. అణగారిన,బడుగు ,బలహీన వర్గాల దళిత, గిరిజన, బీసీ ,మైనార్టీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పమని అన్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ విధానాల మార్పు గురించి చౌక ధరల దుకాణాల డీలర్లకు పౌరసరఫరాల శాఖ అవగాహన కల్పించింది. సన్న బియ్యం స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు, నిల్వలు జాగ్రత్తగా భద్రపరచడం, సంరక్షించడం సంబంధిత రేషన్ షాపు డీలర్ల బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ యం.అన్నపూర్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైకుంఠ శ్రీనివాసరావు, ముదిగొండ.రామారావు, వరద బోయిన పుల్లారావు, శీలం. జమలయ్య, బోసం. శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సమతా వాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జన్మదిన వేడుక




మన ప్రగతిన్యూస్/కొత్తగూడ

భారత మాజీ ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నాయకులుఎమ్మార్పీఎస్ మండల కమిటీ చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించారు. ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి మానుకోట జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పేరొందిన స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత్త. బీహార్ లో ని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. అతను బబూజీ గా ప్రసిద్ధుడు భారత పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు 1935 లో అంటరాని వారికి సమనత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిఫెస్ట్ క్లాసెస్ లీగ్ స్థాపించడం లో అతని కీలకపాత్ర పోషించాడు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు. స్వాతంత్రం అనంతరం జాతీయ నిర్మాణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారిది చెరగని ముద్ర రాజ్యాంగ ప్రాణదాత ల్లో ఒకరు ఆయన రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని ముఖ్యమైన ఆదర్శా ల్లో ఒకటిగా చేర్చేందుకు గట్టిగా కృషి చేశారు ఆయన సేవలను గుర్తించిన ప్రజలు ఆయనను అభిమానంతో బబూజి అంటూ పిలిచేవారు.స్వతంత్రం సిద్ధించక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దేశ నిర్మాణ కార్యాన్ని మొదలుపెట్టాక అభివృద్ధికి సంబంధించి ఆనాడు దేశం ముందు ఎన్నో సవాలు నిలిచాయి.నూతన చర్యలు దృఢమైన విధానాల రూపకల్పన దేశానికి అవసరమయ్యాయి ఎప్పటిలాగే జాతి బబూజీ లోని పార్లమెంటేరియన్ వైపు చూసింది సున్నితమైన క్లిష్టమైన సమయంలో దేశం ముందు ఉన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయన పలు కీలకమైన మంత్రి పదవులు నిర్మించాల్సి వచ్చింది. అప్పుడప్పుడే సొంతంగా నడక నేర్చుకుంటున్న దేశంలో ప్రజల సంక్షోభ సమయంలో ప్రభుత్వం నుంచి సహాయం కోసం పథకాల కోసం ఎదురు చూస్తూ ఉండేవారు అలాంటి క్లిష్ట మైన సమయంలో బబూజీ తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారు. ఆయన కార్య దక్ష దీక్షతలకు నాటి రాజనీతిజ్ఞులు సైతం నివ్వరపోయారు. అంతేకాకుండా మొరార్జీ దేశాయి నేతృత్వంలో ఏర్పడిన జనతా ప్రభుత్వంలో 1979 జనవరి 24 నుండి 1979 జులై 28 వరకు రక్షణ శాఖ మంత్రి తో పాటు ఉప ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్, ఈసం రామస్వామి పి వై ఎల్ మండల అధ్యక్షుడు, ఈసం నరేష్, వి హెచ్ పిఎస్ జిల్లా నాయకులు మైస్ సమ్మయ్య, బేడ బుడగ జంగం నాయకులు బిక్షపతి, రామచందర్, మచ్చ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ మ్యూజికల్స్ రామంభజే ఆడియో సీడీని ఆవిష్కరించిన కలెక్టర్




మనప్రగతి న్యూస్/భద్రాచలం

దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకునే భక్త జనానికి వీనుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్నా తనివి తీరని రామాయణ గాథ భద్రాచల సీతారామచంద్రస్వామిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్నా తనివి తీరదని, అటువంటి సీతారామచంద్ర స్వామిని కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులను ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజికల్స్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు, లక్ష్మి శివరాంజీ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి కరువై మనోవేధనతో మత్స్యకారుడు ఆత్మహత్య

మన ప్రగతి న్యూస్/నాగార్జున సాగర్ ప్రతినిధి



నాగార్జునసాగర్ జలాశయంలో మత్స్యకారుల కుటుంబాలు చాల వరకు చేపలవేట చేస్తూ జీవనం కొనసాగిస్తున్న విషయం అందరికి తెలిసిన విషయమే,జలాశయంలో గత కొంతకాలంగా చేపలవేట విధానంలో అనేక విధాలుగా మార్పులు రావడంతో నదిలో క్రమక్రమంగా మత్స్య సంపద అంతరించిపోయే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి అని ఎన్నో సార్లు మత్స్యకార సంఘాల నాయకులు ఆవేదనలు వ్యక్తం చేసారు,ఇందులో భాగంగా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన చోడిపల్లి దేవుడు( 45) అతను గత 30 సంవత్సరాలుగా నాగార్జునసాగర్ జలాశయంలో చేపల వేట చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు,అతనికి ముగ్గురు అమ్మాయిలు,గత ఐదు సంవత్సరాల నుంచి నదిలో చేపల వేట క్రమంగా తగ్గడంతో సరైన జీవన ఉపాధి లేక ఆర్థిక సమస్యలతో సతమతం అవుతు మూడు సంవత్సరాల క్రితం అతని భార్య ముగ్గురు పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది,అతను వాళ్ళ అమ్మ దగ్గర జీవనం కొనసాగించే వారు,చేపలవేట నిరంతరం కొనసాగక జీవన ఉపాధి సరిగ్గా లేక కుటుంబ సభ్యులు దూరమై మనోవేదనకు గురై చోడిపల్లి దేవుడు తన నివాసంలో ఆత్మహత్య చేసుకోవటం జరిగింది ,ఈ సంఘటన తెలుసుకున్న అతని అమ్మ ఆందోళనతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు,ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ చేరుకొని పరిశీలించి,పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా కమల నెహ్రూ హాస్పిటల్‌కు తరలించారు, అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై తెలిపారు.

## ఆది జాంబవ యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆది జాంబవ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతదేశ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు భారతదేశ దళిత తొలి మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త రాజకీయవేత్త 30 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు పొందినవారు డాక్టర్ స్వర్గీయ బాబు జగజీవన్ రావ్ జయంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం ఆది జాంబవ యువజన సంఘం అధ్యక్షులు సండ్ల లింగయ్య మాట్లాడుతూ జగ్జీవనరామ్ దేశంలో కేంద్ర ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల కోసం సంస్కరణలు చేసి అనేక సేవలందించారు, వ్యవసాయశాఖ, కార్మిక శాఖ, రక్షణ శాఖమంత్రిగా పనిచేస్తూ మరియు దేశానికి ఉపప్రధానీగా సేవలందించారు. కావున ఆయన యొక్క ఆశయాలను మనం అందరం కలిసి సాధిచ్చేంత వరకు ముందుకు వెళదాం అని తెలియజేశారు ఆది జాంబవ యువజన సంఘం అధ్యక్షులు సండ్ల లింగయ్య, ఉపాధ్యక్షులు తలారి శేఖర్, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి (బర్ల )రవి, సహాయ కార్యదర్శి జింక లింగయ్య, సభ్యులు నకిరేకంటి మహేష్, కోరబోయిన నరసింహ, చేగూరి ముత్యాలు, రాజు, గణేష్, అంజయ్య,ఊశయ్య,బాబురావు,నరసింహ, నరసింహ, ఇస్తారి, చిన్న భిక్షం, మల్లేష్, లింగయ్య, గణేష్,వెంకటేష్, స్వామి, కిరణ్, మహేందర్, సురేష్, నరేందర్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మనప్రగతి న్యూస్/ మంగపేట:



రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు శనివారం మంగపేట మండల కత్తిగూడెం గ్రామం లో ఇటీవల రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో మంగపేట మండలం కు 3.60 (మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు ) మంజూరు అవ్వగా కత్తిగూడెం గ్రామానికి నాలుగు సీసీ రోడ్డు లు ఒక డ్రైనేజీ మొత్తం 22 లక్షల రూపాయల గ్రాంట్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రగతి
మన ప్రగతి
RNI-TEL/2014/56375
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక



# బాబు జాగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు జన్నె యుగేందర్**



మన ప్రగతి న్యూస్/చిట్యాల
జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళితుల పక్షాన పార్లమెంట్ వేదికగా చట్టసభలో మన హక్కుల కోసం తను ఎంతో కృషి చేసి ప్రజలకు హక్కులు కల్పించారు. 27 సంవత్సరాల వయస్సులోనే తాను పార్లమెంటు సభ్యుడుగా కావడం ఆనాటి కాలంలో అదొక రికార్డుగా ఉందని అంతేకాకుండా తమ జాతి కోసం నిరంతరం శ్రమించేవాడు జాతీయస్థాయిలో రక్షణ, రైల్వే ,కార్మిక,ఆహార,వ్యవసాయ,ఆరోగ్య వివిధ రకాల శాఖలను చేపట్టిన ఆయన బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను పునర్వ్యవస్థీకరించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కు దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సోదరులంతా సంఘటితమై అసమానతులపై పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రపు రాజేందర్,అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కట్కూరి రాజు,దాసారపు నరేష్, కనకం తిరుపతి,బోనగిరి తిరుపతి, గురుకుంట్ల కిరణ్,, గుర్రపు అశోక్, పాముకుంట్ల చందర్, గుర్రపు తిరుపతి,సరిగోమ్ముల రాజేందర్, కట్కూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ సందర్భంగా పార్టీ అధినేతతో సమావేశం

మనప్రగతి న్యూస్ / గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి /
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శనివారం రోజున మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు కేటీఆర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు సిహెచ్. లక్ష్మారెడ్డి, ఎస్. నిరంజన్ రెడ్డి, వీ. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ





ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఆల్. వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు డా. ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముఖ్య నేతలు మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నేతలు:**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి. జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి (ఆశన్న ), పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా నివాళు లర్పించిన బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



మన ప్రగతి న్యూస్ / నిర్మల్ జిల్లా ప్రతినిధి
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాబూజీగా ప్రసిద్ధుడైన జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధుడు రాజకీయవేత్త గా దేశానికి ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా సేవలందించారన్నారు. అలాగే అంటరాని వారికి సమానత్వం కల్పించుట కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, నాయకులు జమాల్, సత్యం చంద్రకాంత్, మల్లేష్, హిందూ వాహిని, భజరంగ్ దల్ సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థుల దాహం తీర్చిన బత్తుల అంజి

మన ప్రగతి న్యూస్ ములకలపల్లి
ములకలపల్లి మండలంలోని కంపగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో గత రెండు నెలలుగా మోటారు కాలిపోయింది. ఆ పాఠశాలలో వంట వండటానికి, విద్యార్థులు తాగడానికి మంచినీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న మన ప్రగతి రిపోర్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు మరియు మాజీ జడ్పీటీసీ సభ్యులు బత్తుల అంజి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన సహృదయంతో స్పందించి కంపగూడెం ప్రాథమిక పాఠశాలలో మిషన్ భగీరథ పైపు లైన్ వేయించారు. పాఠశాల హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.



## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో నాచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మరియు కోఆర్డినేటర్ చిన్ రెడ్డి రఘుపతి రెడ్డి




మనప్రగతి / నాచారం.
ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాచారంలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కోఆర్డినేటర్ చిన్ రెడ్డి రఘుపతి రెడ్డి , డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బాబు జగ్జీవన్ రామ్ , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆశలను స్మరించుకుంటూ రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు సమాన అవకాశాలు కల్పించే గొప్ప పత్రిక. ఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపి దీపస్తంభం. అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత అని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్ట పడిందని తెలిపారు. ప్రస్తుత దేశ వ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జి కృష్ణ, కృష్ణారెడ్డి, వి ప్రకాష్ రెడ్డి, శ్రీ భద్రయ్య, వి మహేష్, నూతులు కంటి రాజు, కృష్ణ, ఉమా, సుజాత పూర్ణిమ, జయ, కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోంమల్లయ్య



మనప్రగతి న్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :
మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ కి చెందిన (రిక్షా) కార్మికుడు గాదెపాక రాంమల్లు అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం మృతి చెందగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య శనివారం మృతుడు రాంమల్లు కుటుంబ సభ్యులను పరమార్శించి 50కిలోల బియ్యం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జి వై సోమయ్య, బైరు భార్గవ్, కమ్మగాని నాగయ్య గౌడ్ , పెనుగొండ రమేష్, బిజ్జాల సోమన్న,ఎడవెల్లి పురుషోత్తం, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, అంజిరావు, కొంగరి రాములు, రెహమాన్, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్, ఎడవెల్లి భాస్కర్,మృతుడి భార్య, మాధవి, కుమారులు సన్నీ, సందీప్, సంతోష్, పోషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే. డా. మట్టా. రాగమయి దయానంద్.



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.
సత్తుపల్లి పట్టణం బస్టాండ్ దగ్గర మెయిన్ రోడ్ భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి సందర్బంగా ఆ మహనీయుడికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కామల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.....



మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు
ఆత్మకూరు మండలం లోని నీరుకుళ్ళ గ్రామంలో ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అర్షం స్వామి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అర్షం స్వామి మాట్లాడుతూ తన జీవితమంతా కూడా అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేశారని తెలిపారు. దేశం స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే గొప్ప దార్శానికుడని దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని కొనియాడారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్షం బలరాం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు, పిఎసిఎస్ డైరెక్టర్ పిట్టల సూరయ్య,విశ్వకర్మ జిల్లా ప్రధాన కార్యదర్శి పొనుగోటి సత్యం,దళిత బహుజన కూలీ రైతు వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ పిట్టల రాజమౌళి,ఉడుత ప్రభాకర్, పంచనేని రాజేశ్వరరావు తుప్పరి రమేష్ అర్షం సుధాకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు అర్షం బిక్షపతి మాజీ కుల పెద్దమనిషులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- **మర్కుక్ మండల ఎస్ ఐ దామోదర్.**



మనప్రతి న్యూస్/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
యువత మత్తు పదార్థాలకు ఆన్లైన్ బెట్టింగులకు దూరంగా ఉండాలని మర్కుక్ మండల ఎస్ ఐ దామోదర్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామం లో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మర్కుక్ ఎస్ ఐ దామోదర్,షీటీమ్ బృందం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపకూడదని ఆన్లైన్ బెట్టింగ్లకు దూరంగా ఉండాలని ట్రాఫికింగ్,సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని ఆశ, భయము అనే పేరుతో సైబర్ నేరస్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## శ్రీసీతారాముల కల్యాణానికి ముస్తాబవుతున్న దేవాలయాలు....

- **భారీ ఏర్పాట్లు,మా అన్న ప్రసాద వితరణ.....**



మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు
శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. శనివారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పదివేల మంది పాల్గొంటారని వారికి కావాల్సిన మహా అన్న ప్రసాద వితరణ, తీర్థ ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు,చలువ పందిళ్ళను ఏర్పాటు చేశారు. వేద పండితుల వేద మంత్రోత్సనులతో శనివారం ఉదయం సీతారామచంద్ర స్వామికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం మంగళ స్థానాలను నిర్వహించారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం,గూడేపాడు గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, నీరుకులలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, తిరుమలగిరి లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలకు ముమ్మర ఏర్పాట్లను చేస్తున్నారు. కల్యాణోత్సవం తిలకి కించేందుకు వస్తున్న భక్తులందరికీ సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి సకుటుంబ సపరివారంగా పాల్గొంటున్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
ఆదివారం
06.04.2025

# వేలాల గట్టు మల్లన్న గిరి ప్రదర్శన

- సందర్శించిన గో మాల ధారణ భక్తులు
- గోమాల వేసుకుంటే 33 కోట్ల దేవతలకు ఒకేసారి మాల వేసుకునే అవకాశం కల్పిస్తున్నామంటున్న గోమాల సేవా ట్రస్ట్ సభ్యులు.
- భూమిని రక్షించుకోవాలంటే గోమాత రక్షించుకోవాలి అంటున్న గోమాత భక్తులు .
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గోవును జాతీయ ప్రాణిక గుర్తించాలని అంటున్న గో ప్రేమికులు.
- భూమిని సారవంతం చేయగల శక్తివంతమైన మూగజీవి భూమండలం పైన ఉన్నది అంటే ఒక గోవుతోనే సాధ్యమైతది అంటున్న గోమాల భక్తులు.
- గోమాల వేసుకునే భక్తులు సంవత్సరానికి 5 మార్లు వేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు.

మన ప్రగతి న్యూస్/ చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ఏరియాలోని విజయ గణపతి దేవాలయం ప్రాంగణంగా ప్రపంచంలోనే ఎవరు ఆచరించలేని అటువంటి సకల దేవత స్వరూపమైన గోమాత గొప్ప మాలా విధానాన్ని రూపకల్పన చేసి వేద పండితులు సాదు సంతులతో జనవరి మకర సంక్రాంతి పర్వదినాన భక్తులకు మాలలు వేసి ఆవిష్కరణ చేయడం జరిగిందని వివరించారు. గో మాల రెండో విడత రామకృష్ణాపూర్ లోని మురళీకృష్ణ దేవాలయం ప్రాంగణంగా ఉగాది పర్వదినాన 20 మందితో మాలలు వేయడం జరిగిందని వివరించారు.

## గాజుల స్వప్న సంవత్సరీకానికి హాజరైన మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:
కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం కు చెందిన న్యూస్ తెలంగాణ పాత్రికేయులు గాజుల రవి, తన భార్య అయిన గాజుల స్వప్న,శనివారం నాడు తన స్వగృహమైన నెల్లికుదురు మండలం రామన్నగూడెం లో సంవత్సరీకానికి హాజరై వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. కేసముద్రం మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్..ఈయన వెంట దన్నసరి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కేసముద్రం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,గాజుల రవి తదితరులు ఉన్నారు..

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

మన ప్రగతి న్యూస్/కేసముద్రం:



కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు కి ఘన నివాళి అర్పించడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి మాట్లాడుతూ అణగారిన వర్గాల నుంచి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి ఈ సమాజంలోని అసమానత తలమీద అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేసి ఈ దేశంలోనే ఉత్తమమైన దేశ ఉప ప్రధానమంత్రిగా ఎన్నో సేవలు అందించారని బడుగు బలహీన వర్గాల అందరికీ కొని ఆడారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా,సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమారపు మదర్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ,అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు,సీనియర్ నాయకులు మంద సాయి బాబా,అన్నపాక వెంకన్న, మిట్ట గడుపుల జలంధర్, సిపిఎం పార్టీ నాయకులు జల్లే జయరాజు,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దల ఏక స్వామి,బెల్లంపల్లి సుధాకర్, పానుగంటి సుధాకర్,వల్లందాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## సీసీపీఎల్ సీజన్ 3 క్రికెట్ క్రీడలు ప్రారంభం

- క్రీడలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మధువంశీకృష్ణ

మనప్రగతి న్యూస్/చిట్యాల
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా సీసీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు యువత వేసవి కాలంలో చెడు అలవాట్ల కు బానిస కాకూడదని వారిని ప్రోత్సహిస్తూ సిసిపిఎల్ సీజన్ వన్ మరియు టూ క్రీడలకు బహుమతులు ప్రధానం చేస్తూ వారిని ఉత్తేజపరుస్తూ క్రీడాకారులకు దుస్తులు పంపిణి చేసేవారు.శనివారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ కృష్ణ చిట్యాల మండల కేంద్రంలోని పిఎసిఎస్ మైదానంలో ఏర్పాటు చేసిన సి సి పి ఎల్ సీజన్ 3 క్రికెట్ క్రీడలను ప్రారంభించాడు.అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం మొత్తం ఆసక్తి కలిగిన యువత ఇక్కడ క్రీడపోటీల్లో పాల్గొనే అవకాశం కలిపించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీసేందుకు మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా లక్ష రూపాయలు రెండో బహుమతిగా యాబై వేల రూపాయలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రధానం చెయ్యడం చాలా గర్వకారణం అని ఆయన అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు, కొత్తపెల్లి రాము,గంగాధరి రవీందర్, సిసిపిఎల్ సీజన్ 3 నిర్వాహకులు ఇరుకులపాటి వినయ్ కుమార్ క్రీడాకారులు పాల్గొన్నారు....



## రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



మన ప్రగతి న్యూస్ / పిట్లం:
రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు అన్నారు. ఆయన శనివారం చిల్లర్గి సహకార సంఘం ఆధ్వర్యంలో బండపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ శపథం రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఏం సి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి మురళి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగ హనుమాన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిరెడ్డి, బాపిరెడ్డి, జలపతి రెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులు, కార్యదర్శి సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సన్న బియ్యం తో భోజనం చేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.

- తమతో కలసి భోజనం చేసినందుకు ఆనందం వ్యక్తం చేసిన సత్యంపేట ప్రజలు.



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.
సత్యం పేట గ్రామం లో కోయ జాతి కుటుంబాలతో కలిసి రేషన్ సన్న బియ్యం తో భోజనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు.రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ సత్యం పేట గ్రామం సత్యం పేట గ్రామం లో దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన రేషన్ సన్న బియ్యం పథకం అమలు జరుగుతున్న నేపథ్యంలో లో సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం సత్యం పేట ఎస్ టి గ్రామం లో కోయ జాతి సోదరి, సోదరిమనులను కుటుంబాలను స్వయంగా కలుసుకొని వారి కీ రేషన్ షాప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యం గురించి స్వయంగా తెలుసుకొని సత్యం పేట గ్రామానికి చెందిన బండారి వెంకటేష్, సుజాత నివాసం లో రేషన్ సన్న బియ్యం తో ఉండిన అన్నం ను కోయ జాతి కుటుంబాలతో కలిసి భోజనం చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .సత్యం పేట గ్రామస్తులు అందరు పేద ప్రజలకు రేషన్ లో సన్న బియ్యం అందించటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు బట్టి కి, మంత్రి తుమ్మల కి, మంత్రి పొంగులేటి కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేసిన సత్యం పేట గ్రామస్తులు. ఆనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం సత్యం పేట గ్రామ అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారికి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి ధన్యవాదములు తెలిపారు. సత్యం పేట గ్రామస్తులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు రాజకీయ చరిత్ర లో మా కోయ జాతి వారి దగ్గర కు వచ్చి మా ఇళ్లల్లో కూర్చొని రేషన్ సన్న బియ్యం తో మేము వండిన అన్నం ను ఎమ్మెల్యే డా. మట్టా. రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా.దయానంద్ మా అందరితో కలిసి తినటం మా జీవితం లో మరచిపోలేము అని గ్రామస్తులు తెలిపారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో రేషన్ షాప్ లో ఇచ్చిన బియ్యం తినటం దేవుడు ఎరుగు.ఆ బియ్యన్ని అటునుంచి అటే బియ్యన్ని అమ్ముకునేవారు. కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం ఇవ్వటం తో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందం చూస్తున్నాము అని తెలిపారు. ఈ రోజు సత్యం పేట గ్రామం లో రేషన్ సన్న బియ్యం తో ఉండిన భోజనం కోయ జాతి కుటుంబాలతో తినటం మా రాజకీయ జీవితంలో ఇదొక మధురానుభూతి సంఘటన అని ఎమ్మెల్యే దంపతులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గురించి గ్రామస్తులు ను అడిగి తెలుసుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లో నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ నేరుగా ప్రజలు వద్ద కు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటున్నందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అన్ని ప్రజలకు అందుతాయి అని, త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మాణం చేసుకుందాం అని ప్రజలకు తెలిపారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ దేవి



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్
కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కల్లూరు సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలని లక్ష్యముతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, తాలు, రాళ్లు, మట్టి పెడ్డలు లేకుండా శుభ్రపరచాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకం దాన్యం రేటు ఒక క్వింటాకు 2,320 రూపాయలు మరియు బోనస్ 500 రూపాయలు దొడ్డు రకం దాన్యం క్వింటాకు 2,300 రూపాయలకు రైతులు అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు.సొసైటీ సీఈఓ బీరవల్లి. శ్రీనివాసరావు, పుల్లారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైకుంఠ. శ్రీనివాసరావు, యం. రామారావు, ఎస్. జమలయ్య, వి. పుల్లారావు, బి.శ్రీనివాసరావు, పి కమలాకర్ రావు, పంచాయతీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా....

- కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా....



మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు
ఆత్మకూరు మండలంలోని గూడెపాడ్ గ్రామానికి చెందిన ఎండి మహమ్మద్ పాషా ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా మృతుని చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఖాజా మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని, ప్రభుత్వం నుండి మైనార్టీలకు వచ్చే లబ్ధి చేకూర్చుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి కమాలుద్దీన్, ఎండి సలీం,ఎండి భాష,ఎండి అజార్, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా



మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ
సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం కిష్టారం గ్రామం లో రేపు శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా ప్రజలు అందరికి ముందుగా శ్రీ రామ నవమి పండుగ శు భాకాంక్షలు తెలియజేసి కిష్టారం గ్రామం లో శ్రీ కోదండ రామాలయం గుడిలో పూజా కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ . ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డిఈ వెంకటేశ్వర్లు



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి పట్టణంలో శనివారం రోజున స్వతంత్ర సమరయోధుడు, భారత వానికి విషశ సేవలు అందించిన,భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ఉత్సవాలలో భాగంగా జిల్లా డిఈ సంఘం.వెంకటేశ్వర్లు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం భువనగిరి డిఈ సంఘం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం,వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.అనంతరం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా ప్రెసిడెంట్ ఎం ఆర్.రవీందర్,ప్రధాన కార్యదర్శి బొట్ల రాజేశ్వర్ మాట్లాడుతూ మనుషులందరూ సమానమని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. డివిజన్ నాయకులు మరియు విద్యుత్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

RNI-TEL/2014/56375
మన ప్రగతి
తెలుగు జాతీయ దిన పత్రిక
బుధవారం
12.03.2025

# అణగారిన వర్గాల గొంతుకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:-సకల గుణ సంపన్నుడు.సామాజిక విప్లవకారుడు.అంతరాల వ్యవస్థ మీద ధిక్కారస్వరమెత్తిన ధీరుడు.సాంఘిక దురాచారాల మీద యుద్ధం ప్రకటించిన యోధుడు .స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సమరం సాగించిన వీరుడు.అణగారిన హక్కుల గొంతుకై దశ దిశలా వినిపించిన వీరుడు.అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ మని వారి ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బాబు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది.సందర్భంగా వారు మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం భోజ్ పూర్ జిల్లా చంద్వా గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక న్యాయం కోసం పోరాడి వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు అని అన్నారు.1922 లో ఆరా పట్టణంలోని స్కూల్లో చదువుతున్నప్పుడు కుండలో నీరు తాగడానికి వెళ్తే ఆధిపత్య కులాల విద్యార్థులు అడ్డుకుని దళితులకు పాఠశాలలో ప్రత్యేక మంచినీటి కుండలు ఏర్పాటు చేయడానికి సహించలేక కుండలన్నింటినీ పగలగొట్టి నిరసన తెలియజేశారని అన్నారు .దేశానికి సంపూర్ణ స్వాతంత్రం సాధించాలని సామాజిక సమానత్వం నిర్మించాలని ఆయన విద్యార్థి దశలోనే భావించారని 1934 సంవత్సరంలో భారతీయ రవిదాస్ మహాసభ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్,వ్యవసాయ కార్మిక మహాసభలను స్థాపించి పోరాటాన్ని కొనసాగించారు.సమతావాది,మానవతావాది,సుపరిపాలనాధ్యక్షులు స్వతంత్యం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు.నాడు సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం,వివక్షతను నిర్మూలిం చడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత



ప్రభుత్వం "సమతా దివస్" గా పరిగణించడం జరిగిందన్నారు. వ్యవసాయ ,రక్షణ ,ఆరోగ్య,రైల్వేశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా బాబు జగజ్జీవన్ రామ్ సేవలు అనిర్వచనీయం అన్నారు.పట్టుదల,ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం డా.బాబు జగ్జీవన్ రామ్.విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయం. అనేక ఉన్నత స్థాయి పదవులను అధిరోహించి ఉజ్వల తారగా ఎదిగిన మహనీయుడు.దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేని నాటిస్ఫూర్తిని మనము కొనసాగిస్తూ నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని వారు తెలియజేసినారు.

# భక్తులు పండుగ వేళ ట్రాఫిక్ రూల్స్ పాటించండి

**- అన్ని విధాల సాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా ఉన్నాం**

**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్**

మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

రాష్ట్రం లోనే రెండో భద్రాదిగా పేరుపొందిన ఇల్లందకుంట లోని శ్రీరామ మందిరానికి శ్రీరామ నవమి రోజు వచ్చే భక్తులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించి పండుగ సంతోషంగా జరుపుకోవాలని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జరిగే శ్రీరామనవమి వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రీరామ నవమి రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు కనుక ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ స్వామి వారి దర్శనానికి వెళ్లాలని సూచించారు. అలాగే శ్రీరామ నవమి సందర్భంగా గుడికి వచ్చే భక్తులు చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పిక్ పాకెటర్స్ ఉంటారని, ముఖ్యంగా మహిళలు ధరించే ఆభరణాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా విభాగాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బంది కాకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. పండుగ సందర్భంగా పోలీస్ వారు సూచించిన విధంగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రశాంతంగా పండగ జరుపుకోవచ్చని అన్నారు. ఏ ఏ ప్రాంతాల నుంచి వచ్చేవారు ఎలా దర్శించుకోవాలో సూచనలు చేస్తున్నామన్నారు. హుజురాబాద్ జమ్మికుంట నుంచి వచ్చే భక్తులు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద డైవర్షన్ తీసుకొని పార్కింగ్ నంబర్ 1 2లో తమ వాహనాలను పార్కింగ్ చేసుకొని దర్శనానికి వెళ్లాలన్నారు. సాధారణంగా వెళ్లే వాహనదారులు సిరిసేడు మీదుగా వెళ్లాలని సూచించారు.సిరిసేడు నుంచి వచ్చే భక్తులు తమ వాహనాలను నెంబర్ 3,4 లలో పార్కింగ్ చేయాలి. సాధారణంగా వెళ్లే వాహనదారులు వృద్ధాశ్రమం నుంచి కెనాల్ మీదుగా శ్రీరాములపల్లి నుంచి జమ్మికుంట చేరుకోవాలన్నారు. మల్యాల మీదుగా వచ్చే భక్తులు పార్కింగ్ నెంబర్ 5 లో తమ వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. అదేవిధంగా సాధారణ వాహనదారులు కెనాల్ మీదుగా శ్రీరాములపల్లి నుంచి జమ్మికుంటకు చేరుకోవాలని



అన్నారు.

## గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి.

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్.**

మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.



గత నాలుగు నెలలుగా ప్రభుత్వ భూములు గుడిసిలేసుకుని నివాసముంటున్న పేదలకు వెంటనే పటాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో గత నాలుగు నెలల క్రితం ఆక్రమించి పేదలు గుడిసెలు వేసుకోవడం జరిగింది అట్టి స్థలాలకు పట్టాలి ఇచ్చి పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు పేదలు ఇల్లు లేక స్థలాలు లేక ఒక్కొక్క ఇంట్లో మూడు నుండి ఐదు కుటుంబాల నివాసం ఉంటున్నాయని వారందరినీ ఆదుకొని ఇల్లు స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను ఇల్లు స్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలకు స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఇళ్ల స్థలాలు పట్టాలు మరియు ఇల్లు ఇచ్చి పేదల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటమ్మ రంజాన్ బి. సీతమ్మ. ఇస్రాయిల్ అంజమ్మ రంగయ్య సుబ్బారావు తుమ్మల సీత వెంకటేశ్వరరావు హమీద్ జయలక్ష్మి సుబ్బారావు శారద అజయ్ హిట్టా వెంకటేశ్వరావు చెన్నారావు జములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి

**విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి



బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని శనివారం ఇందిరానగర్ ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారె డ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నతుడు, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్. బాబు జగ్జీవన్ రామ్ దళితుల కోసం మాత్రమే కాకుండా ఇతర వర్గాల కోసం పార్లమెంట్ లో ఎనలేని కృషి చేసి చరిత్రలో నిలిచి పోయిన మహా నాయకుడని అన్నారు. ఆయన దేశ వ్యాప్తంగా నాయకులకు మరియు ప్రజలం దరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరిపే ప్రవీణ్ వంజరి, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి తదితరులు పాల్గోన్నారు.

# ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ గా ఇంగిలే రామారావు

**బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం**

**దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**

మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గా మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ను నియమిస్తున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో ఇల్లంతకుంట దేవస్థానం తాత్కాలిక ఉత్సవ కమిటీ చైర్మన్గా రామారావును నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, స్వామివారి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వహించడానికి సాయిశక్తుల కృషి చేస్తామని నాకు ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దుద్దిల్ల శ్రీధర్ బాబు డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు ఈ కమిటీ పని చేస్తుందని చైర్మన్ తో పాటు 13 మంది ధర్మకర్తలు రిక్కల నారాయణ రెడ్డి, కురిమిండ్ల చిరంజీవి, అడ్ల కిషన్ రెడ్డి, గోలి రవికిరణ్ గొడిశాల పరమేశ్వర్,బొమ్మ లావణ్య, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, రెడ్డిమల్ల రామ్ రెడ్డి, కాసం నాగరాజు, కాశీనాదం,మూడేతుల మల్లేశం,జుముత్తుల మధుకర్ రెడ్డి, వీరమల్ల తిరుపతి రెడ్డి,కారింగుల రాజేందర్, ను నియమించారు.



# గ్రూప్-1 పరీక్షలో 129వ ర్యాంకు సాధించిన లక్ష్మీ సాహితి కీ, సన్మానం

మన ప్రగతి న్యూస్/ ఏన్కూర్

ఖమ్మం జిల్లా, వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన లక్ష్మీ సాహితి ఇటీవల జరిగిన గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో 129వ ర్యాంకు సాధించి గొప్ప విజయాన్ని నమోదు చేసింది. అదేవిధంగా లక్ష్మీ సాహితి తండ్రి సంగేపు వెంకటేశ్వరరావు ఎల్ఐసీ ఏజెంట్గా పనిచేస్తుండగా, తల్లి కవిత ఆమెకు స్థిరమైన మద్దతుగా నిలిచారు. ఈ దంపతుల కుమార్తె లక్ష్మీ సాహితి తన కృషి, పట్టుదలతో గ్రూప్-1 పరీక్షలో అద్భుత ఫలితాన్ని సాధించింది. ఈ సందర్భంగా లక్ష్మీ సాహితిని శాలువాతో సత్కరించి, ఆమె విజయాన్ని కొనియాడారు. అదే విధంగా ఆమె తల్లిదండ్రును శాలువాతో సత్కరించి, సన్మానించారు. లక్ష్మీ సాహితి మాట్లాడుతూ నా విజయం వెనుక నా తల్లిదండ్రులు, గురువులు మరియు మిత్రుల ప్రోత్సాహం ఉంది. ఈ సన్మానం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది ఆమె అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆరికాయలపాడు మాజీ ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు , ఎల్ఐసీ ఏజెంట్ గోంగూర శ్రీనివాసరావు, శ్రీ సప్తగిరి హైవే సిటీ వెంచర్ ఇప్ప శ్రీనివాస్, కొంగర సుధాకర్, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన బొంతు శ్రీదేవి యాదవ్

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ప్రోగ్రాం ఇంచార్జ్ గణేష్ నాయక్ తో రాజ్యాంగాన్ని కించపరిచేలా బిజెపి ఆర్ఎస్ఎస్ ఏ విధంగా వ్యవహరిస్తున్నాయి. ప్రజలకు తెలియజేసేలా శనివారం కుషాయిగూడ వీధుల్లో జాతిపిత గాంధీ చేసిన సేవలు స్వతంత్ర ఉద్యమంలో గాంధీ పాత్ర కాంగ్రెస్ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో ప్రతి ఒక్కరికి గాంధీ చేసిన సేవలు తెలియజేసే విధంగా జై బాపు కార్యక్రమం. రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని రాజ్యాంగ విలువలను కాపాడుట కోసం రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజలకు తెలియజేశారు. విధంగా అంబేద్కర్ పై అమిత్షా చేసిన అవమానకరమైన వాక్యాలకు వెంటనే వారిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, వంశీ, రాజు గౌడ్, క్రాంతి, సర్పరాజు, సుజీత్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, లింగం నాయక్, హిర్యా నాయక్, ముత్యాలు, వెంకట్ రెడ్డి, నజీర్, సదానందం,పాండు ముదిరాజు, శ్రీను, శామ్, రఘు గౌడ్, లక్ష్మణ్, ప్రకాష్ రెడ్డి, భాను చందర్, భాను నేత, మహిళా నాయకురాలు సత్యమ్మ, నీరజ రెడ్డి, మున్ని, నిర్మల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# చల్లగరిగలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మనప్రగతి న్యూస్/చిట్యాల



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ అంబేద్కర్ సెంటర్లో లో డాక్టర్, బాబు జగ్జీవన్ రాం,118వ, జయంతి వేడుకలు సామాజిక కార్యకర్త నోముల శివశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గింది.ఈ సందర్భంగా నోముల శివశంకర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం భారత దేశ స్వాతంత్ర్య కార్యకర్తగా మరియు రాజకీయ నాయకునిగా 30 సంవత్సరాలు వివిధ శాఖల్లో పనిచేసినారు భారత దేశ ఉప ప్రధానమంత్రి గా, మరియు కేంద్ర కేబినెట్ వ్యవ సాయ శాఖ మంత్రి గా పని చేసినారు,హరిత విప్లవం అదునికరన ఘననియం గా పెరి గింది, 1974వ సంవత్సరం లో కరువు వలన తివ్ర ఆహార సంక్షోభాన్ని పరిష్కరించే దిగ్వి జయంగా నిర్వహించరాని అన్నారు. ఈకార్యక్రమంలో, సిరిపెల్లి నాగరాజు, సిరిపెల్లి మురళి, మామిడి అయిలయ్య,సంగ కుమారస్వామి,నేరేళ్ల రాజు గౌడ్, రాచమల్ల సురేందర్ సగర,రేవెల్లి నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు శ్రీ రామ నవమి పండగ శుభాకాంక్షలు తెలిపిన

**ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి**

మన ప్రగతి న్యూస్ / ఖమ్మం జిల్లా స్టాపర్



కల్లూరు మండల ప్రజలకు శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా ప్రజలు అందరికి ముందుగా శ్రీ రామ నవమి పం డుగ శుభాకాంక్షలు తెలియజేసి కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీర జ ప్రభాకర్ చౌద రి. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సీతారాముల ప్రేమ, లక్ష్మణుడి విధేయత, భరతుడి త్యాగం, హనుమంతుడి భక్తి మీ జీవితంలో ప్రతిఫ లించాలని కోరుకుంటూ ఈ శ్రీరామనవమి మీ ఇంట్లో అందరికీ సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని, శ్రీరామ చంద్రమూర్తి దయ మీ కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తూ, అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు.

RNI-TEL/2014/56375
మన ప్రగతి
తెలుగు జాతీయ దిన పత్రిక
ఆదివారం
06.04.2025

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర

-జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేష్ గౌడ్,మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి

మనప్రగతి న్యూస్/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి /

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరి రక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ శని వారం రోజు మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి, వరద రాజపూర్,నరసన్నపేట,గణేష్ పల్లి గ్రామాలలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సిద్ధిపేట జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేష్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా పాలన కొనసాగిస్తుందని,భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు పాద యాత్రలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మల్లేశం,మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,తిరుపతి రెడ్డి,క్రాంతి కుమార్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు గచ్చుబాయి వెంకటేష్,నాగిరెడ్డి,కృష్ణ,గోవర్ధన్ రెడ్డి,బీర్



బాల్ సింగ్,అరవింద్,జైపాల్ రెడ్డి,మొండి స్వామి మొండి బిక్షపతి,భాస్కర్,కొండల్ రెడ్డి,సుధాకర్ గౌడ్ లక్ష్మణ్,మహేష్ గౌడ్,నాగరాజు స్వామి,మల్లేశం ,అనిల్,నర్సింలు,కిషన్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి చల్లా పరామర్శ....

మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు



ఆత్మకూరు మండలం లోని అగ్రంపాడ్ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ నాయకులు మద్దూరి సాంబయ్య తల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి, మల్లమ్మ కుటుంబ సభ్యుల ను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ బాధిత కుటుం బాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంట మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమా రస్వామి,మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత విద్యతోనే సమాజ అభివృద్ధి

విద్యలో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

చెన్నూరు మహర్షి విద్య మందిర్ లో 30 వ వార్షికోత్సవ వేడుకలు

మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామంలో గల మహర్షి విద్యా మందిర్ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన 30వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతి థిగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. బాబు జగ్జీవన్ రామ్, చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల వేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడిన పూర్వ విద్యార్థులను అభినందిం చారు. పూర్వ విద్యార్థుల కలయిక కోసం మహర్షి విద్యా మందిర్ గెట్టు టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించడం మరువలేని అనుభూతి అని కొనియా డారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమిస్తుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి నప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదిగి శాస్త్రవేత్తలుగా రాణిం చాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతీ, యువ కులను ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు తొర్రూరు మండలంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టును ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే యశ స్విని రెడ్డితో పాటు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవ స్థాపకులు గంట రవీందర్ ను, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్యను శాలువాతో సత్కరిం చి కృతజ్ఞతలు తెలిపారు. మహర్షి విద్య మందిర్ లో చదువుకునే వెనుకబడిన తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించడం అభినందనీయమని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



గిరగాని కుమారస్వామి, వి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మొలుగూరి యాకయ్య గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, పాలకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ ఎంపీపీ కారపోతుల శ్రీనివాస్ గౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలీం,పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు భుజంగరావు, గిరగాని సమ్మయ్య గౌడ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పుస్కూరి రమేష్ రావు లతో పాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు బొమ్మగాని ప్రదీప్, తమ్మి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి

మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంటలో మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని నివాళు లర్పించి ఘనంగా నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతిలో పుట్టిన గొప్ప నేతని వారు కొనియాడారు. స్వతంత్ర సమర యోధుడిగా మొట్టమొదటి భారత దేశ ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని వారు కొనియాడారు. ఉప ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికిన గొప్ప దేశభక్తులుగా పేరుగాంచిన నేత అని వారి సందర్భంగా తెలియజేశారు. ఆనాటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికిన గొప్ప సంస్కరణ యోధుడిగా పేరుగాంచిన మహానయుడని వారి సందర్భంగా కొనియాడారు. సమాజంలో అసమానతలు తొలగాలని నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని వారు సందర్భంగా పేర్కొన్నారు. నూతన తరానికి మార్గదర్శకంగా బాబు జగ్జీవన్ రావ్ ఆదర్శంగా తీసుకోవాలని వారి సందర్భంగా తెలియజేశారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల కోసం కృషి చేసిన గొప్ప యోధుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోడేటి అనిల్, గొట్టి హర్షవర్ధన్ ,అరవింద్, హరికృష్ణ ,మహేష్ ,ప్రకాష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అను పబ్లిక్ స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన ముఖ్యఅతిధిగా మాజీ కౌన్సిలర్లు

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి



నాగారం మున్సిపాలిటీ ఎస్వి నగర్ కాలనీ రోడ్ నెంబర్ – 5 లో గల అను పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను స్థానిక మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి,7వ వార్డు మాజీ కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని విద్యా ర్థులు రూపొందించిన సాంకేతిక ప్రద ర్శన ప్రతిభకు ముగ్ధరాలు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లల ప్రతిభ ను గుర్తించి వారికీ ఇష్టమైన రంగంలో రానించే విధంగా విద్యార్థుల తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల కుమారి, టీచర్స్ శ్రీసుధా, అపర్ణ, దుర్గా భవాని, కుమారి, కిరణ్ సింగ్, విజయ దుర్గా, మాధవి, సరోజినీ, శిరీష, అనిత, కరుణ, మాధవి, సారిక, వర్ధిని, రత్నకుమారి, రజని, శ్వేతా, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు

# చిట్యాల మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

ప్రసన్నాంజనేయ దేవాలయ కమిటీ చైర్మన్ శృంగారపు రంగాచారి

మనప్రగతి న్యూస్/చిట్యాల



జయశంకర్ భూపాల పల్లి జిల్లా చిట్యాల మండ ల ప్రజలకు భక్తుల కు ప్రసన్నాంజనేయ స్వా మి దేవాలయ కమిటీ చైర్మన్ శృంగారపు రంగా చారి శుభాకాంక్షలు తెలి యజే శారు. శ్రీరామనవమి రోజు ఆలయంలో జరిగే సీతా రాముల కల్యాణానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు భక్తులు అందరూ హాజరు కావాలని ఆ రాముల వారి ఆశీస్సులు అందరూ పొందాలని రామ రామ అనే శబ్దాన్ని నోరార పలికితే చాలు సకల పాపాలు తొలుగుతాయని శ్రీరాముని కళ్యాణం మనందరికీ మహా పర్వదినం అని అన్నారు.

# రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల కొరకు వైద్య శిబిరం సర్వం సిద్ధం

- డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్



జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల కొరకు వైద్య శిబిరం కు అవస రమైన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలుపుతూ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు వైద్య శిబిరం షిఫ్టుల వారీగా వైద్య సిబ్బంది విధులు నిర్వహి స్తారని అందుకు తగ్గట్టు వైద్య సిబ్బందిని డిప్యూటేషన్ పై వైద్య శిబిరంకు కేటాయిం చడం జరి గిందని ఈ శిబిరంలో ముఖ్యంగా స్నేక్ బైట్ వ్యాక్సిన్,డాగ్ బైట్ వ్యాక్సిన్ అంద ుబాటులో ఉంటుందని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, మెడిసిన్స్ అందుబాటు లో ఉంటా యని అలాగే ఎన్ సి డి స్క్రీనింగ్ మరియు అబా కార్డ్స్ జనరేట్ చేయడం జరుగుతుందని శుక్రవారం సభ మరియు ఆరోగ్య మహిళా కార్యక్రమం, టిబి గురించి జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్స్ అవగాహన కల్పిస్తారని 108 సర్వీస్ అందుబాటులో ఉంటుందని ఎవరికైనా అనుకోని ప్రమాదం జరిగితే వారికి ప్రథమ చికిత్స చేసి అవసరం మేరకు పై ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని భక్తులకు ఎవరికైనా అనారోగ్య సమస్య తలెత్తితే వారికి వైద్య పరీక్షలు చేసి అవసరమేరకు మందులు ఇవ్వడం జరుగుతుందని ఈ వైద్య శిబిరం ను భక్తులందరూ సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ను సన్మానించిన సీనియర్ జర్నలిస్టులు



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

ఇల్లందకుంట దేవస్థానం కమిటీ చైర్మన్గా నూతనంగా నియామకమైన ఇంగిలి రామారావు ని శనివారం సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ యూసుఫ్, అంకూస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఫజల్ రహమాన్ శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన మిత్రుడు దేవస్థానం చైర్మన్ గా ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాదించాలి

మేడ్చల్ జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సంధర్భంగా ఉప్పల్ నీయోజ కవర్గంలో శనివారం మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ మల్లాపూర్ లో జగ్జీవన్ రామ్ విగ్రహాల జయంతి వేడుకల్లో పూలమాలవేసినా మేడ్చల్ జిల్లా యస్సీ సెల్ అద్యక్షులు పత్తి కుమార్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, పత్తి కుమార్ మాట్లాడుతూ ధేశంలో బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించడంలో అందారు కృషిచేయాలని అన్నారు. ఈకార్య క్రమంలో మేడ్చల్ జిల్లా ఎస్.సి సెల్ సలహాదారులు పిజి సుదర్శన్ సినీ నాయకులు సీతారాం రెడ్డి, మొసలి శ్రీనివాస్ రెడ్డి, ధనపాల్ రెడ్డి, కప్పర సాయి, మనోహర్, నెమలి అనిల్, గట్టన్న, పోలిపాక అంజయ్య, జమీలా బేగం, ఉమేష్ గౌడ్, పెద్ద యెత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మిక కుటుంబానికి10 పదివేల రూపాయల ఆర్థిక సాహాయం

మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ పైడిపల్లి సమ్మయ్య అను కార్మికుడి తల్లి మరణించి నందున, శనివారం రోజున ఆయన ఇంటికి సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి కొప్పుల శంకర్ మరియుమండల గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు వెళ్లి పరామర్శించి జమ్మికుంట మండల యూనియన్ సహకారంతో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏండిగా రవీం దర్రావు, లద్దనూరు కుమార్ మరియు కమి టీ సభ్యులు కోశాధికారి, మేక మల్ల రాము, సమ్మయ్య చేతికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పేరుగు అశోక్, ఆసాల సారయ్య, కమిటీ సభ్యులు, రాచపల్లి మొగిలి, రవి, భద్రయ్య, సంపత్, సతీష్, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

Printed,published and owned by medaraboina srinivas gangaputra street,nersampet,dist: warangal telangana -506132. Phone 8341423389. Mail id: manapragathinews@gmail.com.regdno. TEL.TEL/2014/56375

జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక
RNI-TEL/2014/56375
ఆదివారం
06.04.2025

# నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.....

**నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్.....**

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం,ఐటీ శాఖ మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం.....**

మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు

బిఆర్ఎస్ అసమర్థ పాలన వలన ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నటువంటి వారికోసం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు 60 కంపెనీలను పరకాలకు నియోజకవర్గానికి తీసుకువచ్చి పరకాల చరిత్రలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి వారిని ఆర్థికంగా స్థిరపరచడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిలిచారని పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి శాఖ మాత్యులు దుద్దిల శ్రీధర్ బాబు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సర కాలంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికలు ఇచ్చినటువంటి హామీ మేరకు 60 పెద్ద కంపెనీలతో భారీ ఉద్యోగ మేళ నిర్వహించి పరకాల చరిత్రలోనే ఒకేరోజు 2000 మందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దని కొనియాడారు. ప్రతిక్షణం పరకాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి యువజన కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఇక



మీదట కూడా నిరుద్యోగులు , యువతి యువకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అండగా ఉంటామని అన్నారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి యువజన కాంగ్రెస్ ప్రక్షాళన పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు తనగుల సందీప్,మండల ఉపాధ్యక్షులు మంగ రాజు,మండల కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

మన ప్రగతి న్యూస్/ భూపాలపల్లి బ్యూరో:

శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొని డా.బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

**ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ**

చిట్ట చివరి పేద కుటుంబం వరకు సంక్షేమ పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని తెలిపారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, కలకత్తా విశ్వ విద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యనభ్యసించారని, 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచబడిందని అన్నారు. 45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల కేంద్ర మంత్రిగా పనిచేశారని, ముఖ్యంగా జగ్జివన్ రామ్ 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని తెలిపారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలపడం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయమని అన్నారు. నేటితరం యువతకు డా బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్



రాహుల్ శర్మ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆచరణలో సామాజిక స్ఫూర్తిని నాటిన మహానాయకుడిగా గుర్తు చేశారు. ఆయన సేవలు ప్రతి ఒక్క భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిఎస్పీ సంపత్ రావు, వివిధ కులసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేజర్ల గ్రామ ప్రజల తరుపున ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞత సభ.

మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ.

సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం లో సీనియర్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో " రేజర్ల గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు సభ" కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువళ్ళ దుర్గా ప్రసాద్ .రేజర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి భారీ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు. రేజర్ల గ్రామం లో జన సంద్రోహం తో సభ వరకు కొలహాలాం గా జరిగిన రోడ్ షో కార్యక్రమం. ఎన్నికలు కు ముందు రేజర్ల గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సింగరేణి భూ బాధితుల సమస్యలు పరిష్కరించి వారి నష్టపరిహారం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇప్పించినందుకు మరియు రేజర్ల గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసినందుకు రేజర్ల గ్రామస్తులు అందరు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు కృత ‍జ్ఞతలు తెలియజేసారు. పలు విషయాలు పై మాట్లాడిన ఎమ్మెల్యే డా. మట్టా. రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.




మట్టా. దయానంద్ . ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి మండలం, పట్టణ, రేజర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# కురవి మండల కేంద్రములో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయం నిర్మించాలి

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**

**గంధసిరి జ్యోతిబసు పట్ల మధు**

మన ప్రగతి న్యూస్/కురవి

ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ కు వినతిపత్రం అందజేత కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామ చంద్రనాయక్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం లోని కురవి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు కురవి మండలంలోని చాలా గ్రామాల విద్యార్థులు పై చదువుల నిమిత్తం ఖమ్మం కు వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది అని తెలియజేశారు అలాగే కొరియర్ మండల కేంద్రంలో గ్రంధాలయానికి బస్టాండ్ సెంటర్లు స్థలం ఉన్నది ఆ స్థలంలో గ్రంథాలన్నీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహానికి సొంత భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వ విప్



రామచంద్రనాయక్ ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ నాయకులు మనోజ్ మహేష్ వినోద్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎంసిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా సపావత్ లింబ నియామకం

మన ప్రగతి న్యూస్/కేసముద్రం:



కోమటిపల్లి ఎంసిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా సపావత్ లింబ ను నియమించినట్లు ఎంసిపిఐ కేసముద్రం మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి ప్రకటించారు. కోమటిపల్లిలో శనివారం నాడు నిర్వహించిన పార్టీ సమావేశంలో మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములను 20 వేల కోట్ల రూపాయలను సమకూర్చుకుందని అరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను అమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములను నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు ఇళ్ళ స్థలాలుగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోళ్ల అబ్బయ్య, నాగేల్లి రఘు,బానోతు లక్ష్మి, బానోతు ఈరు,గణేష్, నాగరాజు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరులో పడిన ఇద్దరు యువకులు మృతి.





మన ప్రగతి న్యూస్/హత్నూర:

ఈతకు వెళ్లి నీట మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం బోర్పట్ల గ్రామంలో గత మూడు రోజులుగా జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు గ్రామానికి చెందిన డబ్బు చంద్రమౌళి అల్లుడు ప్రేమ్ కుమార్ (36), సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం వీరభద్ర పల్లి గ్రామం కుటుంబ సభ్యులతో జాతరకు వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం శివారులోని భీముని చెరువులో ఈత కొట్టడానికి వెళ్ళాడు. చెరువులో ఈత కొడుతూ కొద్దిసేపటి తర్వాత ఊపిరి ఆడక పోవడంతో నీట మునిగిపోయాడు. వారి కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో డప్పు నవీన్ (26) ప్రేమ్ కుమార్ ను కాపాడడానికి నీటిలోకి ఈత కొడుతూ వెళ్ళాడు అతను ఈత కొడుతుండగా నీటిలో ఊపిరి ఆడక నీట మునిగాడు. జరిగిన ఘటన పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ దొరకలేదు. మరుసటి రోజు శనివారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ప్రేమ్ కుమార్, డప్పు నవీన్ మృతదేహాలు వెలికి తీశారు. కుటుంబీకులు డప్పు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సుభాష్ పేర్కొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి

మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహా నీయుడికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురగంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు,మండల మరియు వివిధ గ్రామాల బహుజన నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత గుడికి రూ 10116 విరాళం అందచేత

మన ప్రగతి న్యూస్/కేసముద్రం:



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి తండా లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న దుర్గామాత గుడి నిర్మాణానికి కేసముద్రం పట్టణానికి చెందిన బానోతు భిక్షపతి నాయక్ రూ.10116 విరాళం అందచేయడం జరిగింది. గుడికి విరాళం అందచేసినందుకు ఆలయ నిర్మాణ కమి టీ భాద్యులు భిక్షపతి కి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ నెల 20 వ తేదీన గుడి ప్రారంభోత్సవం కార్యక్రమం, 21 న బోనాలు,22 న సహ పంక్తి భోజనాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్మాణ కమిటి భాద్యులు బానోతు బాలు నాయక్ ఆలయ కమిటీ అధ్యక్షులు, భూక్య రవి, బానోతు వెంకన్న,గుగులోతు రమేష్,బాధవత్ వెంకన్న తెలియచేయడం జరిగింది.

# దేశ వ్యాప్తంగా జై-బాపు, జై-భీమ్, జై సంవిధాన్ ప్రచారం ను శేరిలింగంపల్లి లో ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ..

మన ప్రగతి న్యూస్/శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. శుక్ర వారం రోజున సాయంత్రం ఏఐసీసీ,తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నంసింహారెడ్డి నేతృత్వంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం శుక్రవారం శేరిలింగంపల్లి/చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదీనగూడా కిన్నెర గ్రాండ్ హోటల్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రటరీ,కనెక్ట్ సెంటర్ ఇంచార్జ్ శ్రీ.దుర్గం భాస్కర్ ,ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్,చేవెళ్ల/శేరిలింగంపల్లి నియోజకవర్గ జై బాపు ,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కోఆర్డినేటర్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్ , కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,పూజిత గౌడ్ పాల్గొని నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సందేశని కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు..

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ**

భారత్ దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని,గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమనపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ,గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీస్కొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలరాస్తున్నదని అన్నారు..భారత్ దేశం మన ఉమ్మడి బాధ్యత భారత్ దేశం మన కుటుంబం,మన సమాజం,మన ఆశ ఆకాంక్ష,మనం అనే భావనే మన జాతీయతా,జాతీయ భావనతో దృఢమైన సమాజాన్ని నిర్మిద్దాం,రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిద్దాం అని అన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను,మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని "అవమానించేలా" పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చిందని.జాతి ఐక్యత



ముఖ్యం అని మహాత్మాగాంధీ పేర్కొన్న మాటలను గుర్తు చేస్తూ,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని "మహాత్మా గాంధీ" చూపిన బాటలో ముందుకు సాగాలని," అంబేద్కర్" అందించిన "రాజ్యాంగాన్ని"అనుసరిస్తూ మనం అందరం ఈ మూడు సూత్రాలతో దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.ఏఐసీసీ,టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జమ్మిగడ్డ జ్ఞానమాల టీం తో కలిసి తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో జమ్మిగడ్డలోని బి.జె.ఆర్ కాలనీలోని మహనీయుల విగ్రహాల వద్ద బాబు జగజీవన్ రామ్ 117 జయంతి కార్యక్రమం జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముందుగా బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి సతీష్ బాబు, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు ఎస్.ఏ రహీం, స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు బాబు జగజ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్ఞానముల టీం ఆర్గనైజర్ గగన్ కుమార్ మాట్లాడుతూ బాబు జగజీవన్ రాం పేద బడుగు వర్గాల కొరకు అవిరళ కృషి చేశారని అన్నారు. భారత ప్రభుత్వంలో ఉండి దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన గొప్ప నేత అని అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం నుండి అనేక వివక్షలకు ఎదుర్కొని ముందుకు వచ్చారని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించగా, దాన్ని అమలు చేయడం కొరకు భారత ప్రభుత్వంలో ఉండి ప్రజా సంక్షేమం కొరకు కృషి చేశారని చెప్పారు. భారతదేశ వ్యవసాయ రంగంలో ముందుకు రావడం కొరకు అనేక ప్రాజెక్టులు కట్టడం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడంలో వ్యవసాయ మంత్రిగా ఉండి గట్టి కృషి చేశారని చెప్పారు. అంతేకాకుండా బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి ఆ పోరాట విజయం సాధించడానికి ఆయన కృషి ఎంతో అని చెప్పారు. నేడు ఉన్న సమాజంలో సకల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడటమే ఆయనకు నిజమైన నివాళి అని చెప్పారు. టి-తెలుగుదేశం నాయకులు సతీష్ బాబు, కాంగ్రెస్ నాయకులు కేశెట్టి ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు ఎస్.ఏ



రహీం.. బాబు జగజీవన్ రాం పోరాట స్ఫూర్తిని, చేసిన గొప్ప పనులు శ్లాఘించారు. హాజరైన సభ్యులందరూ బాబు జగజీవన్ రామ్ మరియు మహనీయుల విగ్రహాలకు పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు వెంకటసుబ్బయ్య, బాలు, జయరాజ్, శివన్నారాయణ, వెంకటేశ్వర్లులి జమ్మిగడ్డ జ్ఞానమాల టీం సభ్యులు, వివిధ సంస్థల సభ్యులు. నర్సింహ్మా చారి, రవి నాయక్, దయానంద్, అనిల్ కుమార్, మెకానిక్ కొండల్, నాగేష్, రవి, జాషువా రాములు కాలనీ వాసులు మామిడి శ్రీనివాస్, రవి బిల్లా, నరసింహ మహిళలు జి.ఆర్ .రెడ్డి నగర్ సభ్యులు ఎల్లయ్య, కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

**పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి**

మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి:

దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.శాసన సభ్యురాలు మాట్లాడుతూ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సమాజ నిర్మాణానికి అందించిన సేవలను, త్యాగాలు, పోరాటాల స్ఫూర్తి ని భావితరాలకు అందించినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలు, వారు అందించిన స్ఫూర్తి గురించి తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ తాను జీవించినంత కాలం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. గొప్ప మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. తన జీవిత కాలంలో ఎవరికీ కూడా తలొగ్గి పనిచేయని గొప్ప వ్యక్తి ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని భారత ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన గొప్ప చరిత్ర కలిగిన బాబూ జగ్జీవన్ రామ్ దని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ,ఎస్ టీ రిజర్వేషన్ కోట ఎక్కువ ఉంటదని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాలకుర్తి, దేవరుప్పుల మండలాల పార్టీల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ,నల్ల శ్రీరాములు, ఈ జి ఎస్ రాష్ట్ర



కమిటీ సభ్యులు అందే యాకయ్య,కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పాలకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, ముత్తారం గ్రామ మాజీ ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్,నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదపాక భాస్కర్, పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకటేశ్వర్లు, ఎండి సలీం,గుడ్ల వెంకన్న, కమ్మగాని మహేష్ గౌడ్, రవి, పసులాది ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి కన్నూరి సాయి తేజ వినతి..

మన ప్రగతి న్యూస్/రామగుండం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామగుండం యం ల్ ఏ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి తెలంగాణ క్యాబినెట్ లో రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇవ్వాలి, తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా, రామగుండం నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో, 2004వ సంవత్సరంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర షాప్ చైర్మన్ గా మక్కా న్ సింగ్ రాజ్ ఠాగూర్ బాధ్యత స్వీకరించి, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో సేవ చేసారు, తెలంగాణ రాష్ట్రంలో 2023 సంవత్సరంలో శాసనసభ ఎన్నికల్లో, రామగుండం యం ల్ ఏ గా అత్యధిక మెజార్టీగా గెలుపొందినారు, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించినారు, మరియు, పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ కి అత్యధిక మెజార్టీతో యం పి గా గెలిపించడానికి కృషి చేసినారు, , రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కార్గే, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, భారత్ జూడో యాత్ర కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో బలోపేతానికి పూర్తి స్థాయిలో సేవనందించినారు, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు రామగుండం నియోజకవర్గంలో, సింగరేణి కలరిస్ కంపెనీ, న్ టి పి సి, ర్ ఫ్ సి ఐ, సోలార్ ప్లాంట్, బి థర్మల్ ప్రాజెక్ట్, సిమెంట్ ఫ్యాక్టరీ, పరిశ్రమాలు ఉన్న ప్రాంతము ఇట్టి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం, మరియు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై, ప్రజా సేవకై పనిచేయడం కోసం, యం ల్ ఏ మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని, కన్నూరి సాయి తేజ వినతి పత్రం సమర్పించడం జరిగింది.



# నవాబుపేట శివాలయ పునర్నిర్మానాణానికి విరాళాలు అందజేస్తున్న దాతలు

మనప్రగతి న్యూస్/చిట్యాల



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఏలేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన కీర్తి శేషులు ఏలేటి రాంరెడ్డి జ్ఞాపకర్థం వారి కుమారులు అయినటువంటి ఏలేటి రాజు - ప్రసన్న, మరియు శ్రీనివాస్ - జమున దంపతులు శివాలయానికి విరాళంగా మూడు లక్షల నూట పదహారు రూపాయలుఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో శివాలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మోతుకూరి నరేష్,బిళ్ళ సత్యనారాయణ రెడ్డి, మందల రాఘవరెడ్డి,కాల్వ సమ్మిరెడ్డి,బొమ్మ శంకర్, కొక్కుల సారంగం, మోతుకూరి రాజు,చెక్క నర్సయ్య,సర్వ శరత్, తీగల నాగరాజు,అనగాని రాజయ్య,తిప్పణవేణి రవి, ప్రధాన అర్చకులు రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి కి ముస్తాబైన ఆలయాలు..

మన ప్రగతి న్యూస్ /కాప్రా, ప్రతినిధి



నేడు శ్రీరామనవమి సందర్భంగా కాప్రా సర్కిల్ పరిధిలోని పలు దేవాలయాలు, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకల వేదికలను సుందరంగా ముస్తాబు చేశారు. కుషాయిగూడ శ్రీ శివాంజనేయ దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని నూతనంగా ఏర్పడ్డ శ్రీరామనవమి ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గురుంచి అశోక్ చారి, వరగంటి హనుమంతు తెలియజేశారు. కళ్యాణ మహోత్సవము ఉ: 11-30 ని లకు, అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. భక్తులు సకాలంలో విచ్చేసి తమకు కేటాయించిన స్థలాలలో కూర్చుని శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవమును తిలకించి, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై అవగాహన సదస్సు ..

మన ప్రగతి న్యూస్/శేరిలింగంపల్లి



వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించి దాని వల్ల జరిగే మేలును ప్రజలకు అవగాహన కల్పించడం లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో శేరిలింగంపల్లి నియోజకవర్గములో మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ, లక్ష్మీ నగర్, ఓంకార్ నగర్ లలో నిర్వహించారు. ఒకే దేశం ఒకే ఎన్నికల ద్వారా జరిగే మేలు ను వివరించారు. ప్రజలు కూడా ఈ కార్య క్రమం పట్ల తమ హర్షం ను వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ తో పాటు మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు పార్నంది మాణిక్ రావు మియాపూర్ డివిజన్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు పత్తి భాషా శివ మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ప్రభాకర్ మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు పార్నంది నాగులు మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, కే జంగయ్య, డి. మొగులయ్య బి చోటారాం ,జి సురేష్ కుమార్ ,కే సమ్మయ్య కే భాస్కర్, కే ఈశ్వర్ కే దశరథ్, ,ఎస్ఆంజనేయులు, బి సురేష్ కుమార్ పి.బుచ్చప్ప, ఎం, సంపత్ పి జనార్ధన్ బి పప్పియరాం,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

మన ప్రగతి న్యూస్ / శేరిలింగంపల్లి




బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని మియాపూర్ లో ఆమహానుభావుడికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా ఈ దేశానికి అణగారిన వర్గాలకు అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్యరత్న గ్రహీత భారత దేశ ఉప ప్రధానిగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం ను మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబిసి జిల్లా అధ్యక్షులు రాచ మల్ల నాగేశ్వర్ గౌడ్ రంగా రెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా జిల్లా జిల్లా అధ్యక్షుడు విజయేందర్ సింగ్ మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకులలక్ష్మణ్, సీనియర్ నాయకులు పత్తి భాషాశివ,సీనియర్ నాయకులు ప్రభాకర్ నాయిని రక్త కుమార్, రవీందర్ నాయక్ డేవిడ్, కుమారస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలి చిర్ర ఏకాంతం గౌడ్

మన ప్రగతి న్యూస్/కేసముద్రం:



పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడానికి వారి శ్రేయస్సును కాపాడడానికి తల్లిదం డ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. తిమ్మంపేట గ్రామంలో నూత నంగా నిర్మించిన వివేకవర్ధిని హైస్కూల్ ప్రాంగణంలో శనివారం నాడు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సుమారు 1500 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు.తల్లిదండ్రులను ఉద్దేశించి యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తల్లిదం డ్రులుగా పిల్లల పట్ల శ్రద్ధ,ప్రేమ, బాధ్య తతో వ్యవహరించడం చాలా అవసరం అన్నారు. పిల్లలకు మంచి విద్యను అందించాలని వారికి చదువుల పట్ల ఆసక్తిని కల్పించాలన్నారు.. పిల్లలకు మంచి నడవడిక మరియు విలువలను నేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్,డైరెక్టర్లు గడ్డమీది నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మన ప్రగతి
ఆదివారం
06.04.2025

## వృధా అవుతున్న మిషన్ భగీరథ నీరు..

- పట్టించుకోని సంబంధిత శాఖ సిబ్బంది..
- నీటి వృధా పై గ్రామస్తుల ఆగ్రహం..



మన ప్రగతి న్యూస్/ నడికూడ:
ఒక పక్క ఎండలు రోజుకింత ముదు రుతూ కొన్ని గ్రామాల్లో నీటి ఎద్దటి ఏర్పడుతుంటే.. మరికొన్ని చోట్ల పంచాయతీ సిబ్బంది, వాటర్ మెన్ ల నిర్లక్ష్యంతో తాగునీరు వృధాగా పోతోంది. నీటి వృధాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నడి కూడ మండలం కౌకొండ గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుంచి తాగునీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల తీరుపై గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ నిండిన తర్వాత మోటర్ స్విచ్ ఆఫ్ చేస్తే నీరు వృధా కాదని, ఇతర గ్రామాలకు నీరు అందుతుందన్నారు. దీనితో గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఉండవంటున్నారు. ఇలాగే ట్యాంకులు నిండి నీరు వృధా అయితే మునుముందు గ్రామంలో నీటి కొరత ఏర్పడుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నీటి వృధాను అరికట్టాలని కోరుతున్నారు.

## మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



మనప్రగతి న్యూస్/మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:
భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి పోలీస్ సిబ్బందితో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి గారు మాట్లాడుతూ... సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివి అని అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం సోదరభవం కలిగిన సమాజానిర్మానం కోసం ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్సై శేఖర్, ఏ ఆర్ ఎస్సై సారయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్న పట్టింపేది..?

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వాహన చోదకులు..



మన ప్రగతి న్యూస్/ నడికూడ:
ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల లో..ఎక్కువగా జరిగే ప్రమాదాలు కూలీ లను తరలించే వాహనాలే తరచుగా చూస్తూ ఉన్నాం. ఇతర గ్రామాల నుండి మహిళా కూలీలు నడికూడ మండల కేంద్రం మరియు మండలంలోని పలు గ్రామాలకు మిర్చి ఏరడానికి.. రైతులు టాటా ఏసీ వాహనదారులతో కూలీలను ప్రతిరోజు తరలిస్తూ..వ్యవసాయ పను లు పూర్తి చేసుకుంటున్నారు. సదరు వాహన చోదకులు..కూలీలను పరిమితికి మించి వాహనంలో తీసుకెళ్లడం.మరియు సమయానికి చేరాలనే ఉద్దేశంతో ఓవర్ స్పీడ్ గా వెళ్తున్న క్రమంలో ప్రమాదాలు తరచుగా జరుగుతున్న సందర్భాలు కోకొల్లలు. కుటుంబ పోషణకై కూలీలు వాహనాల్లో ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పో తున్నారు.దీనివల్ల వారి కుటుంబంలో విషాద సంఘటనలు చోటు చేసుకుంటు న్నాయి.మళ్ళీ ఆ సంఘటన మరువక ముందే మరుసటి రోజు ఉదయం అదే పరిస్థితి కనబడుతుంది. దీనితో కూలీలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణి స్తున్నట్లుగా కనబడుతుంది. మరియు ఈ వాహనాల వల్ల..ఎదురుగా వస్తున్న బాటసారులు, వృద్ధులు, పిల్లలు, ఇతర వాహనదారులు సతమత మవుతున్నా రు. సంబంధిత శాఖ అధికారులు, పోలీసులు..వాహన చోదకులకు అవగా హన కల్పించి, కూలీలను, క్షేమంగా తరలించేటట్టు చూడాలని పలువురు కోరుతున్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- పేదల సంక్షేమం కాంగ్రెస్ కే సాధ్యం
- సన్న బియ్యం పంపిణీ తో పేదల కుటుంబాల్లో వెలుగులు
- తినే తిండి వద్ద వివక్షత
- పేద, ధనిక వివక్షత లేని సమాజ నిర్మాణమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం
- సన్న బియ్యం అన్నం తినడం ఆనందంగా ఉంది
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :
రాష్ట్రంలో పేద, ధనిక వివక్షత లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని పెద్ద తండా (కె) గ్రామంలో గల లావుడియా రామదాన్ నాయక్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం తో తయారుచేసిన అన్నం ను పూరి గుడిసెలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజులతో పాటు గిరిజన మహిళలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం పేదలకు వరం లాంటిదని అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో పేద కుటుంబాలు వెలుగులు నిండాయని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ వల్ల దొడ్డు బియ్యాన్ని పేద ప్రజలు వాడుకోలేదని, మధ్య దళారీలకు అమ్మేవారిని తెలిపారు. దొడ్డు బియ్యా ఇతర ఆహార పదార్థాలకు వాడుకునేవారు తప్ప స్వతగా అన్నం వండుకొని పేదలు తినలేదని తెలిపారు. సన్న బియ్యం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో గ్రామాల్లో ని రేషన్ షాపుల వద్ద పేదలు బారులు తీరుతున్నారని తెలిపారు. సన్న బియ్యంతో పాటు తొమ్మిది రకాల వస్తువులను అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, అధికారులు, ఎమ్మెల్యేలు అహర్నిశలు అహర్నిశలు కృషి చేస్తూ పథకాల అమలుకు పటిష్టమైన ప్రణాళికను రూపొందిస్తున్నారని తెలిపారు. ఆరుగాలం కష్టపడిన కష్టజీవులకు దొడ్డు బియ్యం అందించడం వల్ల ఉపయోగం లేదనే సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి తో పాటుమంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టారని, సాహస పీతమైన నిర్ణయాన్ని తీసుకొని డబ్బులు ఉన్నవారు, లేనివారు, పేద, ధనిక అనే తారతన్యం లేకుండా పేదలకు కడుపునిండా సన్నబియ్యం భోజనాన్ని అందించాలని లక్ష్యంతో సన్నబియ్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సన్న బియ్యం అమ్ముకునేందుకు వీలు లేకుండా చర్యలు చేపట్టామని, ప్రతి ఒక్కరూ సన్న బియ్యం పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారని తెలిపారు. సన్న బియ్యం అమ్ముకోకూడదని, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సన్న బియ్యం అమ్మేందుకు గ్రామీణ ప్రాంత పేదలు వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. సన్న బియ్యం పథకాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం త్రాగునీటి సమస్యతో పాటు వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో ప్రజల ముందే ఫోన్లో మాట్లాడుతూ సమస్యను వెంటనే పరిష్కరించాలని, త్రాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సమస్యలను గ్రామపంచాయతీ కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నాయకులు భాస్కర్ నాయక్, గోనె మహేందర్ రెడ్డి, యాకాంతారావు, ఎండి మదర్, ఎండి సలీం, కమ్మగాని నాగన్న గౌడ్, గాదపాక భాస్కర్, పెనుగొండ రమేష్ ,బాలాజీ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడిని పరామర్శించిన నాగుర్ల..




మన ప్రగతి న్యూస్/ నడికూడ:
నడికూడ మండలం రైతు రక్షణ సమితి మండల అధ్యక్షుడు వాంకె రాజు తాత వాంకె రాజేశ్వరరావు పరమపదించగా వారి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలువేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఓదార్చి,పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా. మోటె చిరంజీవి, లోకటి శ్రీనివాస్, మొగ్రి నాగరాజు, వాంకె శ్రీనివాస్, జూపాక భాస్కర్, తదితరులున్నారు.

## ఒక గొప్ప ఆలోచనకు అక్షర రూపం 'ప్రయాణం' పుస్తకం




ప్రయాణం' పుస్తకావిష్కరణ సభలో అతిథులు

మన ప్రగతి న్యూస్ /నర్సంపేట
భిన్నమైన ప్రాంతాలకు చెందిన ప్రముఖ కవులు, రచయితలు కాసుల రవికుమార్, మల్లవరపు ప్రభాకరరావు, డా.నూకతోటి రవికుమార్, మేడిపల్లి అజయ్ లు సంయుక్తంగా రాసిన పుస్తకం 'ప్రయాణం' ఆవిష్కరణ నర్సంపేట పట్టణంలో ఘనంగా జరిగింది. ఒంగోలులోని జానుడి లిటరరీ సెంటర్ నుండి, నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయం వరకు నిర్వహించబడిన సాహిత్య యాత్రలో తమకు ఎదురైన అనుభవాలను, వారు కలుసుకున్న వ్యక్తులను, వారు చూసిన ప్రదేశాలను, ముఖ్యంగా పాకాల, రామప్ప ప్రాంతాలు, లీడ్ గ్రంథాలయం నిర్వహణ గురించి, భవిష్యత్తు కార్యక్రమాల గురించి నలుగురు సృజన కారులు వారి వారి కోణాల్లో సృజించిన అద్భుతమైన పుస్తకము 'ప్రయాణం' అని పుస్తక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. సోషల్ థింకర్స్ ఆధ్వర్యంలో విజ్డమ్ పాఠశాలలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగిస్తూ ఇది ఒక వినూత్నమైన ప్రయోగమని, తెలుగు సాహిత్యంలో నిలిచిపోయే పుస్తకం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత కాసుల రవికుమార్ మాట్లాడుతూ చదువుల కోసం, పుస్తకాల కోసం, సాహిత్యం కోసం కొనసాగించిన ఈ యాత్ర తమకు ఎన్నో విలువైన జ్ఞాపకాలను మిగిల్చిందని అన్నారు. జ్ఞానం కోసం తమ 'ప్రయాణం' ముందు ముందు కొత్త దారుల్లో కొనసాగుతుందని అన్నారు. ప్రయాణం పుస్తకాన్ని విశ్లేషకురాలు విపంచి తనదైన శైలిలో చక్కగా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డప్ప, విజ్డమ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావేద్, నర్సంపేట సోషల్ థింకర్స్ పెండెం భాస్కర్, రఘుపతి, పాషా, కొర్ర రమేష్, నరసింహ, కరుణాకర్ ,శివ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలి....

- రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి....
- నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంక్ష పాలనకు చరమగీతం పాడాలి....
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి...



మన ప్రగతి న్యూస్ / ఆత్మకూరు
మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలనీ పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం లోని పెంచికలపేట గ్రామంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ టీ పీ సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సూచన రవళి తో పాటు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరము రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలనను కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నిరంక్ష పాలనను చరమగీతం పాడాలని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎగితే లింగయ్య, మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్,మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మండల ప్రధాన కార్యదర్శి మందపెల్లి ప్రసాద్,గుండేబోయిన శ్యామ్, మండల ఉపాధ్యక్షులు కుండే కృష్ణంరాజు, మాజీ వైస్ ఎంపీపీ ముద్ధం సాంబయ్య, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, కంచ రవికుమార్, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా,రాష్ట్ర యూత్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, పరకాల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, మండల యూత్ ఉపాధ్యక్షులు మంగ రాజు, కాంగ్రెస్ నాయకులు బోర్గం స్వామి,అంబటి రాజస్వామి, ఎనకతల రవీందర్, రేవూరి జైపాల్ రెడ్డి, అల్వాల రవి, మార్త కేదారి, చిట్టే లింగయ్య, మందపల్లి కిరణ్,మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిర్వాహకుడు అరెస్టు..



మన ప్రగతి న్యూస్/ఆత్మకూరు:
గుట్టుచప్పుడు కాకుండా క్రికెట్ బెట్టింగ్ ను నిర్వహిస్తున్న ముక్కాల రాజు ను టాస్ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఆత్మ కూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ ముక్కాల రాజు ఇంట్లో నిర్వహిస్తు న్నట్లు ట్రాన్స్ఫోర్ట్స్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు ముకుమ్మడిగా దాడి చేసి 42 వేల ఒక వంద నగదు, సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకొని నిర్వాహకుడు ముక్కాల రాజును అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. విచారణ నిమిత్తం ఆత్మకూరు పోలీసులకు ముక్కాల రాజును అప్పగించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :
మండలంలోని పెద్ద తండా( కె ) గ్రామపంచాయతీకి చెందిన ధారావత్ దేవేందర్ ద్విచక్ర వాహనం నడుపుతూ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు, అదే తండాకు చెందిన లావుడియా మమత రాజన్న ల కుమార్తె అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం తరఫున సంక్షేమ పథకాలను అందజేసి దేవేందర్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, సొసైటీ డైరెక్టర్ వాసు, నాయకులు రవి, బాలాజీ, రామ్ ధన్, బాలు, శ్రీను పాల్గొన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
ఆదివారం
06.04.2025

# గురుకుల్ సెట్ లో మెరిసిన చర్లపల్లి పాఠశాల విద్యార్థులు..




మన ప్రగతి న్యూస్/ నడికూడ:
ఫిబ్రవరి 23 వ తేదీన జరిగిన టీజీ గురుకుల సెట్ లో హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష వ్రాయగా.. ఇటీవల వెల్లడించిన ప్రవేశ ఫలితాల వెల్లడిలో 11 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. అర్హత సాధించిన కందికట్ల హర్షిత్,కట్ల హిమాన్షు రెడ్డి, మామిడాల విశ్వ తేజ రెడ్డి, మోస్కే గగన్ వాల్మీ కి, దుబ్బాకుల వశిష్ట భార్గవ, తాళ్లపల్లి శ్రీనిధి, పోతరాజు మోక్ష శ్రీ,బొల్లారం ప్రణవి, శీలం అక్షిత, మంద దీక్షిత, తాళ్లపల్లి శరణ్య విద్యార్థిని విద్యా ర్థులను ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మరియు ఉపాధ్యా యులు లకావత్ దేవా కంచరాజు కుమార్ అభినందించారు.

# 50 యేండ్లు నిండిన భవన నిర్మాణకార్మికులకు5వేలుపెన్షన్ ఇవ్వాలి




మన ప్రగతి న్యూస్/భూదాన్ పోచంపల్లి
50 యేండ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు5వేలుపెన్షన్ ఇవ్వాలని ఏడిసి జిల్లాఅధ్యక్ష, జి.రాములు, ఎం.డిఇమ్రాప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యూనియన్ మహాసభ శనివారం నాడు చేరాల లింగయ్య అధ్యక్షతన జరిగింది. ఈసభలోపాల్గొనిమాట్లాడుతూ మీ సేవలో తంబు విధానాన్ని రద్దుచేయాలని, పెండింగ్లోఉన్నక్లైయిమ్స్వెంటనేవిడుదలచేయాలని అన్నారు. కార్మికులఅడ్డాల వద్ద షేడ్స్మంచినీటివసతి, మరుగుదొడ్లునిర్మించాలన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు 10 లక్షలు, సహజ మరణానికి 6 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వా లన్నారు.ఈసభలోపెద్దలయాదయ్య, చేరాల చిన్న నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన దాసరి రవి




మన ప్రగతి న్యూస్/పరకాల:
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, తన్నీరు హరీష్ రావు టీం దాసరి రవి శనివారం తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును సిద్దిపేట లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి రవిని మాజీ మంత్రి సన్మా నించారు.

# పోయిన ఫోన్ రికవరీ




మన ప్రగతి న్యూస్/ భూపాలపల్లి బ్యూరో :సాంకేతిక పరిజ్ఞానం పోయిన సెల్ ఫోన్ లను తిరిగి యజమానుల వద్దకు చేర్చుతోంది. పోలీసు యంత్రాంగం సాంకేతికత ఆధారంగా సెల్ ఫోన్లను తమ యజమానుల వద్దకు చేరుస్తుంది.ఇటీవల కాళేశ్వరం గ్రామానికి చెందిన చెమ్మల సుధీర్ అనే బాధితుడు తన యొక్క %=ముశ్రీ ఎవ చీూా్గా% ఫోనును తన టీ స్టాల్ వద్ద పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే బాధితుడు కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే కాళేశ్వరం పోలీస్ వారు ఫిర్యాదును తీసుకొని %జజు×=% పోర్టల్ ద్వారా %×వీజు×% నెంబర్ను బ్లాక్ చేసి, ఫోను రికవరీ చేసి, శనివారం రోజున బాధితుడికి పోను ను కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి మరియు వారి సిబ్బంది అప్పగించారు. దీంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జై బాపు జై భీమ్. జై సంవిధాన్. కార్యక్రమంలో బుర్ర నారా గౌడ్



మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి
లింగంపేట్ మండల కేంద్రంలో వాడవాడలో తిరుగుతూ భారత రాజ్యాంగాన్ని గురించి వివరిస్తూ పాదయాత్ర చేస్తున్న లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్. వ్యవసాయ మార్కెట్ కమిటీ వాయిస్ చైర్మెన్ జొన్నల రాజు
మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్ లింగంపేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్. మండల మైనారిటీ అధ్యక్షులు అఫ్రోజ్ . లింగంపేట్ టౌన్ మైనార్టీ అధ్యక్షుడు. ఇర్ఫాన్.కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు. ఎదుల్. అశోక్. మోహన్ గౌడ్. కౌడ రవి. లింగంపేట్ మండలం మైనార్టీ ఉపాధ్యక్షులు సలీం. సీనియర్ నాయకుడు రాజు. బైరయ్య కిరణ్. జీవన్. కుమ్మరి రాజు. తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు**



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్
తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ అధ్వర్యంలో స్థానిక జమ్మికుంట మండలంలోని కోరపల్లి రోడ్డులో గల మార్కెట్ కమాన్ దగ్గర ఏర్పాటు చేసిన భారత దేశ మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈ సందర్భంగా నాయకులు రాచపల్లి వంశీ పులాల నరేష్ రాచపల్లి సాగర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం భారతదేశంలోని ప్రజలకు కావాల్సిన సేవలను అందించారు అలాగే ప్రజలు ఆయన మార్గంలో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉండాలని కోరారు అలాగే జమ్మికుంట లోని కోరపల్లి రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ గల కామాన్ వద్ద మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఈ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ అయిన వోడితెల ప్రణవ్ బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ జిల్లా ఉపాధ్యక్షులు పులాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు శనిగరపు తరుణ్ కుమార్ రాచపల్లి అశ్విన్ గరిగంటి శ్రీధర్ కుక్కల రమేష్ గరిగంటి లింగమూర్తి ముంజల రాజేష్ కొలిపాక శ్రీను గరిగంటి వాసు గరిగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు తాండ్ర ప్రభాకర్ రావు, బత్తుల అంజి



మన ప్రగతి న్యూస్ /ములకలపల్లి
ములకలపల్లి మండలంలో పొగళ్ళపల్లి జగన్నాధపురం పూసుగూడెం పంచాయతీలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సౌజన్యంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను అందజేసిన ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తులఅంజిమొత్తం పదిమంది లబ్ధిదారులకు 2,41,000/- 2 లక్షల41 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు లబ్ధిదారులు మాట్లాడుతూ
పేదల పెన్నిధిగా ఉన్న జారే ఆదినారాయణ కి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు ఆయా గ్రామాల్లో జరిగినది. ఈ కార్యక్రమంలో శనగపాటి రవి, మిరియాల అవినాష్, ఈర్ల మహేష్, రోశయ్య, సురభి రాజేష్, మడకం శ్రీనివాస్, కౌలూరి ప్రసాద్, కొప్పుల రాంబాబు, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ పాలకుర్తి రవి,మాజీ ఎంపిటిసి సునీత, మడకం చిరుమప్ప ప్రజా ప్రతినిధులు యువజన కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల నేత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం కృషి చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి**



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత బాబు జగ్జీవన్ రామ్ ఆశయం సాధనకై అందరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట కిషన్ రావు,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్,మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,జిల్లా బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర నగర్ పార్కు ను ప్రారంభించిన ఎమ్మెల్యే



మన ప్రగతి న్యూస్/ కాప్రా ప్రతినిధి
ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలని వెంకటేశ్వర నగర్ మున్సిపల్ పార్కు సుందరీకరణ పనులు పూర్తికావడంతో శనివారం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంకాల సమయంలో ఆహ్లాదంగా వినోదం కోసం కుటుంబ సభ్యులందరూ కలిసి జిహెచ్ఎంసి పార్కులను ఎక్కువగా సందర్శిస్తూ మనోవుల్లాసాన్ని పొందుతారని, ఈ యొక్క పార్కుల అభివృద్ధి డివిజన్ ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని అన్నారు. కార్యక్రమం అనంతరం వెంకటేశ్వర నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి, వీరభద్రరావు, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి లో జై బాపు జై భీమ్...జై సంవిధన్.



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి
మనప్రగతి న్యూస్/జగదేవపూర్ ప్రతినిధి
సిద్ధిపేట జిల్లా జగదేవ పూర్ రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు, శనివారం జాగదేవ పూర్ మండలం లో ,వట్టి పల్లి ,చట్లపల్లి,గ్రామాల్లోజై బాపు జై బీం జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి పాల్గొని గ్రామ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉన్నదన్నారు.మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కుతున్నారని పౌరుల హక్కులను కాలదోలుతున్నారని అన్నారు,ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ రజిత రాజేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీనాయకులువిద్యాధర్, మునిర్,అమరేందర్రెడ్డి,శ్రవణ్,రాంరెడ్డి,స్వామి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు
- చలువ పందిళ్లతో సర్వాంగ సుందరంగా బయ్యారం రామాలయం
- శ్రీరామ నవమి వేడుకలకు సిద్ధం



మనప్రగతి న్యూస్/ బయ్యారం:
లోక కల్యాణంగా భావించే రాములోరి కల్యాణానికి బయ్యారం కోదండ రామ చంద్ర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అభి జిత్ లఘ్నమున సీతారాములకు జరిగే కమనీయమైన కల్యాణ వేడుక భక్త కోటికి మధురానుభూతులను మిగల్చనుంది.జగదేక వీరుడికి,జగన్మాత సీతాదేవికి అత్యంత వైభవోపేతంగా జరిగే వేడుకను కనులారా తిలకించి పులకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది. నూతన కమిటీ ఏర్పాటు అనంతరం ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చోటుచేసుకోవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతి




పూలమాలవేసినివాళులర్పించిన తడక వెంకటేష్, సంఘ ప్రతినిధులు
మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని శనివారం నాడు స్థానిక నగరపాలక సంస్థపరిధిలోని హస్తినాపురం కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత తడక వెంకటేశ్ హాజ రై జగ్జీవన్ రామ్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వెంకటేష్ తోపాటునాలుగో వార్డ్ రాజా,మాజీకౌన్సిలర్ సంఘ ప్రతినిధులుజగ్జీవన్ రామ్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పోతగళ్ళ దానయ్య, గౌరవ అధ్యక్షుడు పెద్దల యాదయ్య, అధ్యక్షుడు పోతగళ్ళ సతీష్ తో పాటు నల్ల లక్ష్మన్, కొండమడుగు రాజు,ఎల్లస్వామి,బాల్రాజ్,కొమ్ము లక్ష్మణ్, ఉషయ్య, శ్యామ్ ,ఎర్ర శంకర్,నరేష్, సందీప్,బిక్షపతిపూలమాలలువేసినివాళులర్పించారు.

## విలేజ్ టు విలేజ్ క్రికెట్ టోర్నమెంట్..

- డార్క్ టు లైట్ ఎన్జీవో ఆధ్వర్యంలో
- క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి జెల్ల వెంకటస్వామి.



మన ప్రగతి న్యూస్/ రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్

రాజన్న సిరిసిల్ల : ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో డార్క్ టు లైట్ ఎన్జీవో ఆధ్వర్యంలో చిప్పలపల్లి గ్రామ శివారులో జరుగుతున్న విలేజ్ టు విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి గారు విచ్చేసి టాస్ వేసి శనివారం నాడు మ్యాచ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి మాట్లాడుతూ యువత మొబైల్ ఫోన్లు లోని ఆన్లైన్ గేమ్స్ కు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంటారని అదేవిధంగా ఉన్నత చదువులు చదివి మానవతవిలువలు పెంపొందించుకుని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ,కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకు ఇస్తున్న ఉచిత శిక్షణా తరగతులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని యువకులకు ప్రోత్సాహం నింపారు. డార్క్ టు లైట్ ఎన్జీవో అనేక కార్యక్రమాలు చేస్తున్న బొడ్డు తిరుపతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు విజయ్, సంపత్, ముడపెల్లి. రాజు, సాయి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ఆదర్శనీయం



-చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన గొప్ప వ్యక్తి

-బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

మనప్రగతి న్యూస్/మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:

స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు జిల్లా అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు.అంతకుముందు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ...జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి,దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించార న్నారు, స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు.భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు.పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారని తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యల కొరతకు పరిష్కారం చూపారని ఆయన అన్నారు.బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, తక్కెళ్ళపల్లి రవీందర్ రావు లు మాట్లాడుతూ... కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు.సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు.నేటి యువతరానికి మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువత లబ్ధి పొందాలని సూచించారు.ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సాంఘిక సంక్షేమ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్,లి జిల్లా అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డును తవ్వి వదిలేసిన అధికారులు




మన ప్రగతి న్యూస్ / కుత్బుల్లాపూర్ నియోజక వర్గం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ లో ఇన్కాయిస్ సెంటర్ వద్ద హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు 4 నెలల కిందట మరమ్మత్తుల కోసం రోడ్డును తవ్వి మళ్ళీ సిమెంట్ ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలేశారు. దీని వల్ల ప్రజలకు, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఈ సమస్యని పరిష్కరించాలని ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ కి మరియు వాటర్ వర్క్స్ జిఎం సుబ్బరాయుడు దృష్టికి తీసుకెళ్లిన, వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి పనులు పూర్తి చేసి, ప్రజలకి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్.బి కాలనీ డివిజన్ అధ్యక్షులు కొలెపాక అంజయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించి 50 ఏళ్లపాటు పార్లమెంటేరియన్ గా 30 ఏళ్ళు పాటు కేంద్రమంత్రిగా ఆధునిక భారతదేశపు నిర్మణానికి స్ఫూర్తివంతమైన సేవలు అందించి తన జీవితాన్ని సమసమాజ స్థాపన కొరకు కృషి చేసిన ఘనత మన భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కే చెందుతుంది అని వివరించారు. జగ్జీవన్ రామ్ కోరుకున్న అసమానతలు లేని ఒక స్వేచ్ఛయూత ప్రజాస్వామ్యం కోసం ఎనలేని కృషి చేసిన వారి అడుగుజాడల్లో మనం పాయనించాలని హితవు పలికారు. ప్రేమతో మనందరం మననం చేసుకునే “బాపూజీ”దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసిన “నేతాజీ”స్వాతంత్ర్య సమరయోధులు, బహుజనుల కై అణగారిన వర్గాల అభ్యున్నతికై సామాజిక స్థాపనకై కదం తొక్కిన సంస్కరణోధ్యమ నేత, మహోన్నతమైన పదవులను అధిష్టించి ఈ దేశపు అభివృద్ధికి పాటుపడిన ఆదర్శప్రధాత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుల స్మృతికి ఘన నివాళి అర్పిస్తున్నాను అని పరమేశ్వర్ రెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జై బాపు ,జై బీమ్ ,జై సంవిధాన్ కోర్డినేటర్ సీతారాం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అంజయ్య, శ్రీనివాస్, మల్లికార్జున్, నవీన్, కిషోర్, నరేందర్, మల్లేష్, శ్రవణ్ గౌడ్, రమేష్, వేణు, శ్రీనివాస్, టిల్లు, సురేష్ గౌడ్, సమ్మయ్య, శ్రీకాంత్, వేణు, జెమినీ, లాజర్, అనిల్, నిక్కీగౌడ్, జోసఫ్, అంజయ్య, రాణి, శిరీష యాకూబ్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి



మన ప్రగతి న్యూస్ /కొత్తగూడ

కొత్తగూడ మండలంలోని వెలుబెల్లి గ్రామానికి చెందిన ఐత లక్ష్మి 56 ఇసుక కోసం వెళ్లగా ట్రాక్టర్ లోడ్ చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడడం తో ఐత లక్ష్మి మృతి చెందింది, మృతురాలు కొడుకు ఐత అనిల్ ను వివరణ కోరగా ఇంటి నిర్మాణం కోసం దగ్గర్లో ఉన్నటువంటి వాగు నుండి ఇసుక తెచ్చు కోవడానికి ట్రాక్టర్ తీసుకొని వెళ్లగా తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి డబ్బా బోల్తా పడడంతో ట్రాక్టర్ డబ్బా కింద పడి ఐత లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు,

ఈ విషయంపై ఎస్ఐ రవికుమార్ ను వివరణ కోరగా ఇసుకకు వెళ్ళిన మృతురాలు ఐత లక్ష్మి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్లో ఇసుక తీసుకురావ డానికి వెళ్లారు, ఇసుక తోలుకొని వస్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా రావడంతో ట్రాక్టర్ పల్టీ కొట్టిందని ట్రాక్టర్ బోల్తా పడడం తో ఐత లక్ష్మి మృతి చెందిందని భర్త ఐత మల్లయ్య పిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తూ పోస్ట్ మార్టం నిమిత్తం గూడూరు మార్చురి కి తరలించడం జరిగిందని ఎస్సై రవికుమార్ తెలిపారు.

## ఏప్రిల్ ఫూల్ అనడం సమంజసమా??

**తెలంగాణ శ్రీనివాస్ నాయక్**



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత,తెలంగాణ సాధన నికార్సైన ఉద్యమ కారుడు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ శనివారం నాడు భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రావ్ జయంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ లో వారి విగ్రహానికి పూల మాలతో జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ..జోహార్లు..నివాళులు అర్పిస్తూ మాట్లాడుతూ ఏప్రిల్ ఫూల్ అంటూ బడుగు బలహీన సామాజిక పేద వర్గాలను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఏప్రిల్ నెలలోనే ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి,జగ్జీవన్ రామ్ జయంతి,పూలే జయంతి ఎంతోమంది మేధావుల వర్ధంతిలు..అలాగే తక్కలపల్లి రవీందర్రావు సంధ్యా రాణిలా వివా వార్షికోత్సవాలు ఇలా ఎన్నో వెలకట్టలేని అద్భుతాలు,అమోఘాలు, మహా ఐశ్వర్యం లాంటి చరిత్రలో ఎన్నో ఉన్నాయని ఇది పూర్తిగా తెలుసుకోకుండా అవిజ్ఞానం తో..అవివేకంతో వ్యవహరించడం సమంజసం కాదు అని అలాగే బీహార్ రాష్ట్రంలో 30 ఎకరాలపైగా వ్యవసాయ భూములు ఉండి కుల వర్ణ వివక్షతకు అవమానానికి గురైన వ్యక్తి జగ్జీవన్ రవ్ అని వీరి కంటే నిరుపేదవాడైన ప్రపంచ మేధావిగా కొని యాడ పడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పవాడని కొనియాడుతూ నేడు..స్వ ప్రకటిత, అప్రకటిత, “మేధావులు “గా కొనసాగుతున్న కొన్ని వర్గాలకు,నిమ్నకుల ద్రోహులకు సూచించారు.. తక్షణమే వారి ఆలోచన విధానాలను మారాలని జ్ఞానోదయం కలగాలని భజనలు,బ్యూరోక్రసీ ఆపాలని కులాన్ని తాకట్టు పెట్టకూడదని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు..

## మనువాదానికి వ్యతిరేకంగా “రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం”

- నినాదంతో గ్రామ గ్రామాన సభలు,సమావేశాలను జయప్రదం చేయండి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు




మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:-మహాత్మ జ్యోతిరావు పూలే ఈనెల 11న జయంతి నుండి 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు మనువాదానికి వ్యతిరేకంగా “రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామనే “ నినాదం గ్రామ గ్రామాన సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు,సదస్సుల ద్వారా ప్రచారాలను నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.శనివారం రోజున సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో రాజ్యాంగం, రాజ్యాంగంలో ఉన్న పౌరుల హక్కులను,మత స్వేచ్ఛను,ప్రజాస్వామ్యాన్ని,లౌకిక తత్వాన్ని,ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసి చట్టంలో ఉన్న ముఖ్యమైన వాటిని ఎత్తివేసి మనువాదాన్ని,సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలనే నీచమైన ఆలోచనలను బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు.ఎంతో చరిత్రగల్ల భారతదేశం భిన్నమతాలకు, భిన్నసంస్కృతులకు నిలయంగా ఉన్నదని ఆనాడు మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహానుభావులు కులవివక్షకు,అంటరానితనానికి వ్యతిరేకంగా అందరూ సమాన హక్కులను పొందాలని,అందరికీ రాజకీయ,ఆర్థిక,సామాజిక సమానత్వం రావాలని అనేక ఉద్యమాలు చేశారని,చట్టాలు కూడా తీసుకొచ్చారని,రాజ్యాంగాన్ని రూపొందించారని అలాంటి మహానుభావుల స్ఫూర్తిని వారు తీసుకొచ్చిన చట్టాలను మతోన్మాద మనువాద బిజెపి మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలపైన,వారు తిని తిండిపైన,సంస్కృతి పైన,కల్చరల్ పైన దాడులు నిర్వహిస్తుందని ఆవేదన వెలిబుఇచ్చారు.ఈ విధానాలను గ్రామీణ స్థాయి ప్రజలదాకా తీసుకపోయి వాటిని ఎండగట్టి భారత రాజ్యాంగ స్ఫూర్తిని కిందిదాకా తెలియజేయడానికి మహానుభావుల యొక్క జయంతీల సందర్భంగా వాడవాడనా ఉత్సవాలు నిర్వహించాలని నర్సింహ కోరారు.అనంతరం సిపిఎం భువనగిరి మండల పూర్వపు కార్యదర్శి, ఐలు యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి,అనాజిపురం గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్ భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,అన్నంపట్ల కృష్ణ,అశోక్,కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల,అబ్దుల్లాపురం వెంకటేష్,కొండపురం యాదగిరి,మధ్యపురం బాల్ నర్సింహ,కళ్లెం లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



మన ప్రగతిన్యూస్/ జోగులాంబ గద్వాలజిల్లా ప్రతినిధి:

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత శ్రీరామ నవమికి రావాలని ఆహ్వాన పత్రిక ఇచ్చిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక మునెప్ప, బుల్లా వీరేష్, కొత్తపాలెం సవరప్ప, లొట్టి జయప్ప, నీలహళ్లి గ్రామ పెద్దలు ధరూర్ మండల పరిధిలో నీలహళ్లి గ్రామంలో ఈ నెల 6 తేదీ నాడు ఆదివారం రోజు శ్రీరామాలయ దేవస్థానం లో సీతారాముల కళ్యాణం మహోత్సవం జరుగుతున్న సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మనుఆదివారం మధ్యాహ్నం 11:00 గంటలకు స్వామివారి శోభాయాత్ర లో పాల్గొనలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు చిలుక మునెప్ప, బుల్లా వీరేష్, కొత్తపాలెం సవరప్ప, లొట్టి జయన్న నాయకులు పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాద యాత్ర ...




మన ప్రగతి న్యూస్/ రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్

రాజన్న సిరిసిల్ల :ముస్తాబాద్ మండలంలోని మొర్రయిపల్లె గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాద యాత్ర కార్యక్రమానికి మండల ఇంచార్జ్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాజ్యాంగం ద్వారానే ఈరోజు మనం ఎంతో స్వేచ్ఛగా బతుకుతున్నామని రాజ్యాంగాన్ని మార్చుడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు, రాజ్యాంగం అంటే కేవలం ఒక పుస్తకం కాదు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ జ్యోతిరావు బాపులే లాంటి ఎందరో మహానుభావుల ఆలోచనల విధానాలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు,బిజెపి అధికారంలోకి రావడానికి ముందు దేవుని పేరు చెప్పి మాయమాటలు చెప్పి,కులాల మధ్య,మతాల మధ్య,చిచ్చు రేపుతు హిందుత్వ ముసుగులో ప్రజలను మోసం చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్చార్జ్ నాగం కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చినటువంటి ఆర్టికల్స్ ని పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలమధ్య కుల,మత బేధాలు తీసుకొచ్చి నయవంచన చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.పార్లమెంటులో హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఇప్పటికైనా వెనుక్కి తీసుకోవాలని అన్నారు,మహాత్మా గాంధీ స్ఫూర్తిని బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి మాజీ ఎంపిటిసి ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ బిసి సెల్ మండల అధ్యక్షులు, పలు గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
తెలుగు జాతీయ దిన పత్రిక
RNI-TEL/2014/56375

ఆదివారం
06.04.2025

## బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో యువత నడవాలి



మన ప్రగతిన్యూస్/టేక్మాల్
మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రం లో ని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ప్రజా ప్రతినిధులు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ.. మనం ప్రతి ఏటా ఐదవ తేదీన ప్రముఖ జాతీయ నాయకుడు మరియు సామాజిక న్యాయం కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించుకుంటాం. బాబుజీ అని ముద్దుగా పిలవబడే ఆయన జీవితం సందేశం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి బీహార్ లోని చాంద్వాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొన్నారు. విపక్షను ఎదుర్కొన్నప్పటికీ అతను విద్యను అభ్యసించడం ఆపలేదు. చదువుకునే సమయంలో వివక్షను ఎదుర్కొన్న సంఘటనలు సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలనే అతని దృఢ సంకల్పానికి ఆజ్యం పోశాయి. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. దేశ చరిత్రలోనే 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా చేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ గారిది అని వారు కొనియాడారు.అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన బాబు జగ్జీవన్ రామ్ 1971 భారత్– పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగినా 1952 నుండి ఆయన చనిపోయే వరకు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన బాబు జగ్జీవన్ రామ్ తన 78వ ఏటా కన్నుమూశారు. ఆయన చూపిన సంస్కరణలు మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరప్ప, మజార్, పాపయ్య, కిషోర్, సలీమ్, యశ్వంత్ రెడ్డి, సిద్దయ్య, ఎల్లయ్య, రాజు, మల్లేశం, నాగరాజు, రాజు, సిద్ధి రాములు, వడ్డే రాములు, ఎల్లయ్య, లక్ష్మణ్, మహేష్ రెడ్డి, రమేష్ నాయక్, మోహన్, మల్లేశం, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు, దుర్గేష్, నరేందర్, శివకుమార్,

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు




మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి:
డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని రాజు చౌరస్తాలో దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు యాదగిరి స్వామి మాదిగ మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం మనగారిన వర్గాల హక్కుల కోసం అల్పెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ వారి ఆశయాలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షులు దండు రామచంద్రం, జలగం నరేష్ మాదిగ, డాక్టర్ రాపోలు సత్యనారాయణ , మన్యపు విజేందర్ ,దేవసాని ఉపేందర్ , విహెచ్పిఎస్ యాదగిరి, చింత ఆంజనేయులు ,గంగారపు యాకన్న, జె.నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం పరిశీలించిన ఎమ్మెల్యే



మన ప్రగతి న్యూస్/ పిట్లం:
బిచ్కుంద మండలం వాజీద్ నగర్ గ్రామంలో వడగళ్ల వర్షం వల్ల దెబ్బతిన్న జొన్న,వరి పంటలను శనివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంట దెబ్బతిని రైతులు నష్టపోయారని ఈ విషయాన్నిప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ఇప్పటికే అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక రూపొందించడం జరిగిందని తెలిపారు.కాబట్టి రైతులు ఎవరూ ఆందోళన చెందకూడదని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా వేణు

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు**

మన ప్రగతి న్యూస్/భూదాన్ పోచంపల్లి
చౌటుప్పల్బార్అసోసియేషన్ఉపాధ్యక్షునిగాభూధాన్ పోచంపల్లి నగరపాలక సంస్థకు చెందిన సీనియర్ న్యాయవాదిరాపోలువేణు నియామకం కావడం పట్ల నగరపాలకసంస్థకుచెందినపలువురుశుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మన ప్రగతిన్యూస్/ కొత్తగూడ
మండలంలోని ఓటాయికి చెందిన రాధారపు కవిత వై / వీరస్వామి 30,000 రూపాయల గల చెక్కు తగిడి సరిత వై / వసంతరావు 60,000 రూపాయల గల చెక్కు తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అందజేసిన ఓటాయి కాంగ్రెస్ పార్టీ కమిటీ సీనియర్ నాయకుడు గట్టి రాములు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల సారంగపాణి.
మండల రామచందర్ బూత్ కమిటీ అధ్యక్షులు.తురుష దామోదర్ యూత్ మండల నాయకులు. ఎరుకల రాజ్ కుమార్ మాజీ ఉప సర్పంచ్.ల్యాధల్ల సోమనర్సు మాజీ ఉపసర్పంచ్. యేషబోయిన ఎల్లయ్య మాజీ ఉపసర్పంచ్. దనసరి సాయి యూత్ నాయకులు.పున్నం కుమార్ బీసీ సెల్ నాయకులు తురస నారాయణ లు పాల్గొన్నారు

## శ్రీ రామ నవమి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మురళి నాయక్



మనప్రగతి న్యూస్/మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర వారి కళ్యాణ మహోత్సవాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆదివారం జరగనున్న శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఈ రాములవారి కళ్యాణం చూసేందుకు వచ్చే ఆశేజనానికి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని సీతా రామచంద్ర వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు కావున వారికి అన్ని సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లను దగ్గరుండి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




మన ప్రగతి న్యూస్/వీణవంక
వీణవంక ఏఐసిసి పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపల్ రెడ్డి ఆధ్వర్యంలో. వీణవంక మండలంలో ని మామిడాలపల్లి, బేతిగల్, కోర్కల్ గ్రామాలలో జై బాపు ,జై భీం,జై సంవిధాన్ నినాదంతో బిజెపి పార్టీ అవలంబిస్తున్న వైఖరిని ఖండిస్తూ 400 సీట్లు వస్తే రాజ్యాంగ సవరణ పేరుతో రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తామని పదేపదే పార్లమెంటులో గాంధీ, అంబేద్కర్ ల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నిరంకుశ ధోరణికి పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టే సమయం ఒకే దగ్గరలో ఉంది. రాజ్యాంగం రచించిన అంబేద్కర్ భవిష్యత్తులో ప్రతి ఒక్క వ్యక్తికి స్వేచ్ఛ, స్వాతంత్రం,సమానత్వం అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రచించారు .అలాంటి మన రాజ్యాంగాన్ని మార్చి నిరంకుశ పాలన చేద్దామని చూస్తున్న బిజెపి పార్టీ ని భవిష్యత్తులో తిరగనియ్యమని హెచ్చరించారు.భవిష్యత్ తరాలకు రాజ్యాంగ ఫలాలు అందించే భారత రాజ్యాంగాన్ని, భారత దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ఎం కాంగ్రెస్ నాయకులు సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మహారాజుల సేవా సంఘం, ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




మన ప్రగతి న్యూస్/నాగార్జున సాగర్ ప్రతినిధి
నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ బాబు జగ్జీవన్ రామ్ సమతా ప్రాంగణంలో ,మహారాజుల సేవా సంఘం, ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగింది, స్వాతంత్ర సమరయోధుడు భారత దేశ తొలి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మొదటగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం వక్తలు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని,అణగారిన వర్గాల ఆశాజ్యోతి సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ అణగారిన, అట్టడుగు వర్గాల కోసం పోరాటం చేసిన మహావ్యక్తి అని ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని ఆయన సేవలను మనందరం గుర్తుంచుకోవాలని బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వం లో కార్మిక కమ్యూనికేషన్లు రక్షణ మంత్రిత్వ శాఖలతో సహా ముఖ్యమైన పదవులను చేపట్టి దేశంలో పలు మార్పులను తీసుకువచ్చారని ఆయన నాయకత్వంలో దేశ విధానాలు పాలనను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని హరిత విప్లవానికి నాంది పలికారని, ఆయన వ్యవసాయ రంగంలో తెచ్చిన సంస్కరణలు నేటికీ గుర్తుండిపోతాయని 1974లొ ఏర్పడిన ఆహార సంక్షోభం సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారు అన్నారు, దేశంలో ఎక్కువ కాలం పని చేసిన క్యాబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారని దళిత హక్కుల కోసమే కాక మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొని అందర్నీ చైతన్యపరిచేవారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహారాజుల సేవా సంఘం సభ్యులు వీరబాబు, కె నకులరావు, కొమ్ము పుల్లారావు, జి భద్రయ్య, కే రాందాస్, ,శ్రీనివాస్, మందా రఘువీర్, కొమ్ము పూర్ణ, అలుపూరి శ్రీనివాస్, మంద సంజీవయ్య, లింగాల పెద్దులు, ఆలిండియా బంజార జిల్లా ఉపాధ్యక్షులు సపావత్ చంద్రమౌళి నాయక్ సతీష్ ,సామాజిక కార్యకర్త గోరంట్ల శివరాం ప్రసాద్,చిరు నాగార్జున ,పిల్లి శ్రీనివాస్,పి.రాజు, సాంబశివరావు,నక్క కిశోర్, మర్రి నరేందర్, గణేష్ తంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 118 వ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్
కల్లూరు ప్రధాన రహదారిపై గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా దళిత సంఘ నాయకులు సంగేపు రామకృష్ణ, ఆదూరి కిరణ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, మాజీ జడ్పిటిసి లక్కినేని రఘు హాజరయ్యారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంచి అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ప్రతి ఏటా ఐదవ తేదీన ప్రముఖ జాతీయ నాయకుడు మరియు సామాజిక న్యాయం కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించుకుంటాం. బాబుజీ అని ముద్దుగా పిలవబడే ఆయన జీవితం సందేశం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి బీహార్ లోని చాంద్వాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొన్నారు. విపక్షను ఎదుర్కొన్నప్పటికీ అతను విద్యను అభ్యసించడం ఆపలేదు. చదువుకునే సమయంలో వివక్షను ఎదుర్కొన్న సంఘటనలు సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలనే అతని దృఢ సంకల్పానికి ఆజ్యం పోశాయి.దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు.దేశ చరిత్రలోనే 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా చేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ గారిది అని వారు కొనియాడారు.అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన బాబు జగ్జీవన్ రామ్ 1971 భారత్–పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగినా 1952 నుండి ఆయన చనిపోయే వరకు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన బాబు జగ్జీవన్ రామ్ తన 78వ ఏటా కన్నుమూశారు. ఆయన చూపిన సంస్కరణలు మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి మేకతోట్టి పుల్లయ్య,బొక్కా వెంకటేశ్వర్లు, పరిగడుపు రాము, బైర్ల కాంతారావు, మాజీ ఎంపీటీసీలు కొండూరి కిరణ్, దామాల రాజు, ఖమ్మంపాటి పుల్లారావు, మాజీ వార్డు నెంబర్లు ఖమ్మంపాటి రమేష్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,దామాల సురేష్ బాబు,ఖమ్మంపాటి శ్రీనివాసరావు, యంగల సురేష్, వేము మోహన్ బాబు,వంశీనంద నాయక్, బాబు జగ్జీవన్ రామ్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

మన ప్రగతి

ఆదివారం
06.04.2025

## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయలో భువనగిరి నందు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు.ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త,రాజకీయవేత్త బీహార్ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల్లోంచి విచ్చేసినారు.వారిని బాబూజీగా పిలిచేవారని పేర్కొన్నారు.పాకిస్తాన్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు.కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన 2010 కాలంలో కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేక అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు ఎప్పుడు గుర్తుండిపోయేలా వారి అంగీకారాన్ని తెలిపినారు.అంటరాని వారికి సమానత్వం అంకితమైన ఆలిండియా డిప్రెస్ట్ క్రాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించినారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలీ,పచ్చల కట్టే సోమేశ్వర ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిగల ప్రదీప్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వడిచర్ల కృష్ణ,కూర వెంకటేశం,గంగా,మహమ్మద్ జలీల్ మరియు గ్రంథాలయ సిబ్బంది జి రాజ్యలక్ష్మి.నీలం శ్రీనివాస్.కావ్య,లక్ష్మమ్మ పాల్గొన్నారు

## దళిత హక్కులకు పునాది వేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ : ఏపూరి వెంకటేశ్వరరావు



మన ప్రగతి న్యూస్/ తల్లాడ
ఘనంగా జగజ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలునిమ్న కులంలో పుట్టి తామెదురుక్కున్న కులవివక్షతను అధిగమించి నిమ్న కులాలకు ఆత్మగౌరవం, హక్కులు కల్పించి రాజ్యాధికారం దిశగా పేదవాలళ్లు ముందుకు రావాలని దళిత సమాజాన్ని మేలుకొలిపిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్, వారి జయంతిని పురస్కరించుకొని వారు చేసిన సేవలను కొనియాడుతూ వారి అడుగుజాడల్లో నేటి యువత ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. తల్లాడ మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తల్లాడ మండల తాసిల్దార్ సురేష్ బాబు, గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ మాదిగ, మాట్లాడుతూ సమాజంలో పేద వర్గాల హక్కుల కోసం ఆత్మగౌరం కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని, మహాత్మ పూలే ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసుడుగా వారి ఆశయాలను దళిత కులాలకు వివరిస్తూ చట్ట సభల్లో దలిత హక్కులకు పునాది వేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ వారి పుట్టినరోజు సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినాలుగా ప్రకటించి మహనీయుల ఆశయాలను కొనియాడటం అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు సభా అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు మాదిగ, గౌరవ అధ్యక్షుడు అద్దంకి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాగంటి శ్రీను మాదిగ, ఉపేందర్ మాదిగ,బాబు ,యాలాద్రి,చాంద్,శ్రీహరి మాదిగ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైనది ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు



మన ప్రగతి న్యూస్/ పిట్లం:
ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైనదని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు అన్నారు. ఆయన శనివారం పిట్లం మండలం కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పిఆర్టి యు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ అభినందన సభలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుండు లక్ష్మణ్ నుశాలువాతో సన్మానించారు..ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తూనే అంచెలంచెలుగా ఎదిగి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి చేరుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో వారు మరింత ఎత్తుకు ఎదగాలని, సమాజశ్రేయస్సుకుపాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి గ్రూప్ సభ్యులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోదీ

### కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం



మన ప్రగతి న్యూస్/ సిద్దిపేట జిల్లా ప్రతినిధి.
రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోదీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని సిద్దిపేట నియోజకవర్గ పూజలహరి కృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను 10 .11. 12.వ వార్డులలో వార్డ్ సలీం చంది శీను సాయి ప్రతాప్ ఇమ్రాన్ అలీ ఆధ్వర్యంలోఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. అన్ని వర్గాల వారితోపాటు మైనార్టీ వర్గానికి కూడా బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి పయ్యావుల ఎల్లం సాకీ ఆనంద్ గంప మహేందర్ రావు పూజలో గోపికృష్ణ వహాబ్ గయాజుద్దీన్ అజ్మత్ సందీప్ యాదవ్ వంశీ సంతోష రజిని ఎల్లవ్వ కావేరి పద్మ బెజ్జన్నీ బి నవాజ్ బైరి సాయి తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నాగార్జున సాగర్ లో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మన ప్రగతి న్యూస్/నాగార్జున సాగర్ ప్రతినిధి
భారత తొలి దళిత ఉప ప్రధాని సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బస్టాండ్ ప్రాంగణం లో , నందికొండ మున్సిపాలిటీ, మాదిగ సోదరులు, ,షెడ్యూల్ తరగతి సంక్షేమ సంఘం,( ఉద్యోగులు) ఆధ్వర్యంలో శనివారం సంయుక్తంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం వారిరువురు బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన పిదప మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలను ప్రతి యొక్క భారతీయుడు తెలుసుకోవాలని ఆయన జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఎంపిగా కేంద్ర మంత్రి పదవులు సుధీర్ఘంగా 50 సంవత్సరాలు అనుభవించి ఆ పదవులకే వన్నె తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తపన పడిన గొప్ప వ్యక్తని అందరు బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళాలని వక్తలు అభిప్రాయపడ్డారు. తర్వాత ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం లో స్థానిక ప్రజలు పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదాసు విక్రమ్, ,సపావత్ చంద్రమౌళి నాయక్ , ఆదేపు నాగార్జున, గుంటి కోటేశ్వరరావు,నిర్మల, ప్రెస్ శీను, ఉపాధ్యక్షులు అలిపిరి శ్రీను ,అభిమానులు తదితరులున్నారు.

## స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల




మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో స్వాతంత్ర సమరయోధుడు,సంఘసంస్కర్త,రాజకీయవేత్త,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎస్ఐ డి హరిత



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్
కల్లూరు విజ్ఞాన్ విద్యానికేతన్ లో శనివారం రిటైర్ ఉద్యోగి ఎస్.కె అబ్దుల్ లతీఫ్ ఆధ్వర్యంలో ఎస్ ఐ దిద్దిపూడి హరిత చేతుల మీదుగా నిరుపేద ముస్లింలకు రూ, 36వేల విలువైన చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలని తప్పన ఉన్న లతీఫ్ నిరుపేద మహిళలకు వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ముందుగా విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం ఎస్సై హరిత ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు వేల్పుల కృష్ణయ్య, ఎస్ డి అమీరుద్దీన్, రిటైర్డ్ హెచ్ఎం కావేటి కృష్ణయ్య, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎస్ కే ఇస్మాయిల్, ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రామయ్యకు లగ్గం

**ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదామ్.**

**లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్.**

మన ప్రగతి న్యూస్/ చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి
యావత్ హిందూ బంధువుల ఆరాధ్య దైవం మర్యాద పురుషోత్తముడిగా పేరొందిన శ్రీరామచంద్రుడు జననం మన అందరికీ పండుగ దినం అదే శ్రీరామనవమి

ఉత్తర భారత దేశంలోని సరయు నది తీరాన అజమహారాజు కుమారుడు దశరథ మహారాజు అతని భార్యలు కౌసల్య, సుమిత్రీ, కైక అయోధ్య నగరాన్ని పరిపాలిస్తుండెను వారు పుత్ర సంతానం కొరకు ఋశ్యశృంగుని ఆజ్ఞ మేరకు పుత్రకామేష్టి యాగం చేయగా ఆ యాగ ఫలితంగా వసంత శోభలో చైత్ర మాస శుద్ధ నవమి, గురువారం, పునర్వసు నక్షత్రం, కర్కాటక లగ్నంలో సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు ఏడవ అవతారంగా శ్రీరామచంద్రుడిగా కౌసల్యకు, లక్ష్మణ శత్రఘ్నులు సుమిత్రికి, భరతుడు కైక కు జన్మిస్తారు. వీరి యొక్క జన్మదినమే ఈనాటి మన శ్రీరామనవమి. దుష్ట శిక్షణకై శిష్ట రక్షణకై శ్రీరాముడిగా అవతరించాడని వీరి జన్మదినాన్ని ఊరు-వాడ, గుడి-బడి, పేద-ధనిక, కుల-వర్ణ తారతమ్యాలు లేకుండా ఘనంగా నిర్వహిస్తారు.

ఉత్తర భారతంలో శ్రీరాముడి జన్మోత్సవాలు నిర్వహిస్తే దక్షిణాదిన మాత్రం రాముల వారి కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీరామనవమి కి ముందు తొమ్మిది రోజులపాటు అంటే పాల్గున అమావాస్య నుంచే నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభించి ఒక్కో రోజు ఒక్కో వాహనంపై ఊరేగిస్తూ సప్తాహాలు నిర్వహించి పాటలతో పవళింపు సేవలు చేసి తరిస్తారు.

ఇక శ్రీరామ నవమి రోజున మైథిలిగా పేరొందిన జనకస్య కుమార్తె శ్రీ సీతా దేవి రాములవారికి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తారు.

ఒకప్పుడు ఈ కళ్యాణ ఘట్టం అనేది గర్భాలయంలోనే జరిగేది కానీ ప్రముఖ వాగ్గేయకారుడు కంచర్ల గోపన్న( రామదాసు) ఈ కళ్యాణ తంతు అనేది అందరూ తిలకిస్తుంటే ఆరు బయట జరగాలని చట్టం తీసుకొచ్చారు అప్పటినుండి ఆరుబయట స్వామివారి కళ్యాణం చేస్తున్నారు.

ఈ తెలుగు ప్రాంతంలో రామయ్య తలంబ్రాలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిచి స్వామివారికి సమర్పించుకుంటారు. కేవలం గుళ్ళు గోపురాలే కాదు ఇండ్లలో సైతం ప్రత్యేక పూజలు చేస్తారు.

స్వామివారి కల్యాణం అనంతరం వారికి ఎంతో ప్రీతికరమైన వడపప్పు, పానకం, పులిహోరలను అందరూ భక్తితో స్వీకరిస్తారు. కళ్యాణం లో సీతారాములు పోసుకున్న తలంబ్రాల కోసం జనాలు పోటీపడతారు. ఇక సాయంకాలం హనుమత్ లక్ష్మణ సీతా సమేతుడైన కళ్యాణ రాముని ఉత్సవమూర్తులను పల్లకిలో కూర్చోబెట్టి భాజాభజేంత్రీలు, భజన గీతాలు, ఆడపడుచుల ఆటల మధ్య స్వామి వారి ఊరేగింపు కోలాహలంగా సాగుతుంది. అందరూ శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు

**రవితేజ మంతెన సాహిత్య విద్యార్థి**

**9908709075**